# అడుగుజాడల అనుసరణ.. ఆరాధన..



## గురుదేవా!

సమగ్ర మానవ జీవనవిధానాన్ని సమున్నతంగా
ఆ'చరించి' చూపిన మార్గదర్శి మీరు..
సద్ధర్మాచరణ ద్వారా మాత్రమే లభ్యమయ్యే సుఖశాంతులతో
సాయిపదాలను చేరే బాటను చూపిన
పరమబంధువు మీరు..
సాయిభక్తునికి వెతలేమిటని ప్రశ్నించి
వెలుతులు పోగొట్టిన వెలుగుదివ్వె మీరు..
ఆధ్యాత్మికత అంటే 'ఆనందంగా జీవించడమే'నని
తెలియ చెప్పిన 'వైతాళికులు' మీరు..

మీ అడుగుజాడలే మాకు బాట..
మీ అభయవచనాలే తరతరాలకు పెట్టనికోట..
మిమ్ము అనుసరించే బిడ్డల జీవితాల్లో
పూయాలి సమత, మమతల పూదోట..

www gurukrupa.info
+91 83672 00045


శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై!
సద్గురు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీకీ జై!!



బిడ్డలను తీర్చి 'దిద్దాలన్న' అనంతప్రేమికుని తపన..
ఆ కరుణాసముద్రునికి కృతజ్ఞతల నివేదన..
ఆరాధన..

# గురుకృప

ఆరాధనోత్సవ సంచిక



**కింవచనీయం గురుమహిమ ।**
**కిమ వచనీయం గురుమహిమ ॥**

అనన్య, అవ్యాజ ప్రేమతో, అవధులు లేని కరుణతో బిడ్డలను దరిచేర్చుకుని అనుగ్రహసిరితో
అందరినీ ఆశీర్వదించి వారి సాన్నిధ్యాన్ని ప్రసాదించారు. బిడ్డలు ఎక్కడున్నా,
ఏమి చేస్తున్నా, ఏ పరిస్థితులలోనైనా తల్లి తాబేలువోలే కనిపెట్టుకు చూసుకున్నారు.
ఏ ఒక్కరినీ వారి పుట్టుకను చూసో, వయసును చూసో, యోగ్యత,
శక్తి సామర్ధ్యాలను చూసో  తమ దరి చేర్చుకోలేదు. మనిషిని మనిషిగా చూసారు.

**అదే మహిమ - శ్రీసాయి అనంత మహిమ...**
**ప్రేమానుభూతుల మాల... భక్తవరదుని లీల...**

అనుభూతి అందామా... అనుభవమందామా... ఆనందమందామా...
అనుబంధమందామా... ఇవన్నీ కలగలసిన అనుగ్రహమందామా...
ఇది అయాచితంగా శ్రీసాయి ప్రసాదించిన వరం.
వాత్సల్యంతో సద్గురుమాయి పాడే ఆనందజీవన సుస్వరం..
ఇప్పటికీ, ఎప్పటికీ వారి మాట, తలపు, స్మరణ, సన్నిధి మాత్రమే మమ్ము నిలబెట్టేది...
ఆద్యంతాలు లేని వారి చరణాలను చేర్చేది...
పదాలు వర్ణించలేని పరమప్రేమ వారిది...

- గురుకృప -



**శరణన్న వారిని కరుణించు**
**గురుదేవులొక్కరు చాలు.**

ఆ ఒక్కరితో అనుబంధం పెంచుకుంటే చాలు,
ఇంకే ఒక్కరితో అనుబంధం అవసరమనిపించదు.
ఆ ఒక్కరి ప్రేమకు పాత్రులమైతే చాలు.
ఇక ఏ ఒక్కరి ప్రేమ కోసం మనసు పరితపించదు.
వారు తప్ప మనల్ని గట్టెక్కించేవారు మరెవరూ ఉండరన్న
నిర్ధారణకు రావడమే ఆయనపై మనకుండే ఏకనిష్ఠ.
అలాంటి నిష్ఠ కలిగిన తన నిజభక్తులను
ఆ నిత్యనిర్మలుడు నీడలా వెన్నంటే ఉంటాడు.
సదా మనల్ని సంరక్షించుకునే గురుదేవులనే సకలంగా
భావించి శరణాగతిని పొందడం ఆధ్యాత్మికతకు పరాకాష్ఠ.
సద్గురు చరణాలు జీవకోటిని తరింపచేసే పుణ్యధామాలు.
ఆ చరణద్వయాన్ని మనసారా దర్శిస్తే జ్ఞానం, అభయం, సిరులు సంప్రాప్తించడమే కాక,
కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాది దుర్గుణాలు సమసిపోతాయి.

- గురుకృప -



మనలోని లోపాలను సవరించుకుంటూ 'లక్ష్యశుద్ధి'తో ముందుకు పోయే ప్రయత్నం చేయాలి, ఈ ప్రయత్నంలో 'విసుగూ విరామం' లేక 'నిష్ఠ-సబూరీ'లతో 'ఆనందం'గా బాబా గురుదేవులపై ఉన్న 'ప్రేమ-భక్తి'తో ఆ ప్రేమానంద స్వరూపులైన వారి 'ప్రేమకై ప్రేమిస్తూ', ఇక నేను అనే దానికి ఆస్కారం లేని 'నమస్కార' స్థితిలో అడుగడుగునా సాష్టాంగపడుతూ, ఇప్పటికీ మన అవసరాలన్నింటికీ 'సమాధానం చెప్పే సమాధి'ని దర్శించుకుంటూ-నాకు, నా చిత్రపటానికీ తేడా లేదు అన్న బాబా చిత్రపటం ముందు రోజూ కొద్దిసేపు కూర్చుందాం.

అలా 'సాయిఊసులో, సాయిధ్యాసలో' నిరంతరం ఉండే మెళకువలు తెలుసుకునేందుకు, 'గురువుగారి సాధనలో తొలిసోపానాలు' చదువుకొని, గురుదేవుల ఆదర్శంతో, మన మార్గంలో మనం వెళ్ళే ప్రయత్నానికి వారిని ఆధారం చేసుకుని ప్రయత్నం చేసి చేసి, మన 'అసహాయత'ను గుర్తించి, మన ప్రయత్నం వల్ల కాదు, వారి 'అనుగ్రహం'తోనే అన్నీ జరుగుతాయని తెలుసుకున్ననాడు, మనకనుభవమయిన వారి 'అనుగ్రహాన్ని' అనుభూతి చెందుతూ, నిజంగా 'మనకేం కావాలి' అనేది తెలుసుకుని, మన మనస్సు చేతిలో మనం మోసపోకుండా ఉండేందుకు కొన్ని 'నియమాలు' పెట్టుకొని, మన (బాబా) 'సద్గురు ప్రేమకక్ష్యలో' 'ఆనందపారవశ్యం'తో ఆ 'ప్రేమతత్వాన్ని' అర్థం చేసుకుంటూ పోదాం. మనం ఏ 'పవిత్రక్షేత్రాలు' దర్శించినా అక్కడ ఆ రూపంలో కూడా బాబానే ఉన్నారన్న ఎరుకను పెంపొందించుకుంటూ, బాబా మనతో ఆడే 'ఎరుక మరపులహేల'ను 'ఆనందంగా' దోబూచులాడుతూ, అప్పుడప్పుడూ మనకొచ్చే 'కోపాన్ని జయించడం ఎలా?' అనే శీర్షికలో గురుదేవులు వివరించిన విధంగా, విషయాలను అర్థం చేసుకోవడం, ప్రేమను పెంచుకోవడం, అవగాహన పెంచుకోవడం వంటి వాటిని ఆచరణలో పెట్టే పప్రయత్నం చేస్తూ, మన జీవితపు 'నిగూఢతత్వాన్ని' అర్థం చేసుకునే పయత్నం చేస్తూనే సాయిపథగాములమై, ప్రతి ఒక్కరం సాయి సైనికులమై, సాయి వసుధైక కుటుంబంగా అందరం కలిసి సాయి రహమ్ నజర్ కరనా, బచ్చోంకా పాలన కరనా అనే 'ఆరతి' పాటను పాడుకుంటూ సాయిబాబా సాయిబాబా అని ఎలుగెత్తి పిలుస్తూ ఆనందంగా నృత్యం చేస్తూ, సాయినామస్మరణలో ఓలలాడుదాం.

**- టి. మురళీకృష్ణ, హైదరాబాద్**




సంపుటి : 26
సంచిక : 5

ఆరాధనోత్సవ సంచిక
13 నవంబర్ 2023



గురుకృప





# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది. **- శ్రీబాబూజీ**

## లోపలి పేజీలలో



**పథగామి** 4
- జీవన బృందావనం

**గురువుగారి సత్సంగం** 7
- శ్రీబాబూజీ

**సమాధి.. దివ్య సాన్నిధ్యం** 18
- గురుకృప

**మనస్సు అంతర్ముఖం చేసుకోవడం** - శ్రీబాబూజీ 19

22 **సత్సంగం**
- గురువుగారి సత్సంగభాషణల నుండి

24 **సాయిపథంలో సత్సంగాలు**
- సాయిపథం

25 **షరతులు లేని మీరా ప్రేమ**
- గురుకృప

26 **గురుకృపాలహరి**
- గురుకృప

నిర్వహణ : ***గురూజీ ఆశీస్సులతో - గురుబంధువులు***

**GURUKRUPA**

Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# పథగామి

## ఆనంద జీవనం సాయిజగం

**పసిపాప-పరమగురువు :** పిల్లలు దైవస్వరూపాలు. బాలవాక్కు బ్రహ్మవాక్కు అంటారు. ఈ లోకంలో తల్లీబిడ్డల అనుబంధం కంటే మధురబంధం లేదు. ఆ బంధానికి సమానమైనది కూడా మరొకటి కనిపించదు. అమ్మను చూడగానే బోసినవ్వులతో వికసించే పాప ముఖసౌందర్యాన్ని వర్ణించే భాష పుట్టలేదు. పాప కేరింతలకు పులకించే మాతృహృదయ స్పందనలు కొలిచే పరికరం లేనేలేదు. మనమంతా పరమాత్మకు ముద్దుబిడ్డలం, అమృత శిశువులం. బాబా మహరాజ్, మనం రాజపుత్రులం.. రాజపుత్రికలం అంటారు శ్రీబాబూజీ. తన పాపతో అమ్మ దోబూచులాడినట్టు, మనతో దైవం సరదాగా దోబూచులాడుతున్నాడు. (ఎరుక మరుపుల హేల నీ దివ్య లీల) దోసిలితో ముఖాన్ని దాచుకున్న అమ్మ, వేళ్ల మధ్య నుండి పాపను చూస్తున్నట్లు, దైవం కూడా మనను చూస్తున్నాడు. ఆయన కోసం మనం వెతుకుతుంటే ముసిముసిగా నవ్వుకుంటున్నాడు. ఆయనకిప్పుడు చక్కిలిగింతలు పెట్టాలి. తట్టుకోలేక ముఖాన్ని కప్పిన చేతులు పక్కకు తీస్తాడు. ఒకరినొకరు చూసుకోవాలి. ఇంతసేపూ దాక్కుని, ఇప్పుడు దొరికిపోయినందుకు ఆయన, కనిపెట్టినందుకు మనం గలగలా హాయిగా నవ్వుకోవాలి.

"తల్లీబిడ్డల సహజీవనంలోని ఆధ్యాత్మికబంధాన్ని అవగాహన చేసుకున్న వారికి ఏ మతగ్రంథమూ పఠించవలసిన అవసరం రాదు. ఏ ప్రవక్త బోధలతోనూ పనిలేదు." బాల్యమనే బంతిపువ్వు, అమాయకత్వపు కొమ్మతో భగవంతుడనే మొక్కను గట్టిగా పట్టుకుని ఉంది. అందుకే పిల్లలూ, దేవుడూ కల్లకపట మెరుగని కరుణామయులని కవులు కొనియాడారు. ఒకవైపు, ఏమీ తెలియని పాప అమాయకత్వం, మరొకవైపు అన్నీ తెలిసిన అమ్మజ్ఞానం. ఈ విరుద్ధ ద్వంద్వాల వింతబంధం అవగాహన చేసుకుంటే సృష్టిలోని అన్ని ద్వంద్వాల మధ్యనున్న ఆధ్యాత్మిక రహస్యం అర్థమౌతుంది. మానవజాతికి ఎదురయ్యే అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుంది. తల్లీ-బిడ్డల అనుబంధం, దేవునికీ-జీవునికీ మధ్యన గల సంబంధం. (అందుకే శ్రీసాయిని ద్వారక్‌మాయి అన్నారు శ్రీబాబూజీ.)

పాపకు మాత్రమే అమ్మ స్వంతం. పాపకు మాత్రమే అమ్మపై స్వతంత్రం. పసికందుకు తల్లిని వెతికే అవసరం రాదు. అమ్మే పాపను వెతికి అక్కున చేర్చుకుంటుంది. అమాయకపు పసి హృదయం చిన్నదవుతూ, ఆలోచించే మెదడు పెరుగుతున్న తరుణంలో అమ్మను వెతికే అవసరం పాపకు





# శరశ్చంద్రికా సౌరభం

పూజ్య గురుదేవులు చెప్పిన ఒక మాట, మామూలుగా మానవుడి సహజ లక్షణం తనకేదైనా మంచి జరిగితే అది పదిమందితో పంచుకోవడం, అలాగే మన గురుదేవులు తాము పొందిన 'అసమానమైన సాయి ప్రేమను' ఆ 'ఆనంద స్వరూపుని' 'ప్రేమతత్వాన్ని' 'విసుగు విరామం' లేక ఎన్నో సత్సంగాల ద్వారా తెలియజేసారు. 'సత్సంగం' కంచెవంటిది అని కూడా చెప్పారు, మరి బాబా-గురుదేవుల వద్ద మనమిప్పుడు పొందుతున్న అనుభూతులను నిరంతరం నిలుపుకోవాలి అంటే 'నిరంతర ప్రవాహం'గా సాగే సత్సంగాలను అంటిపెట్టుకోవడం మనందరికీ ఎంతైనా అవసరం. 'జీవితం' మనకు ఒక వరమని ప్రతీక్షణం 'ఆనందం'గా జీవించాలని, జీవితంలో మనం చేసే పని ఏదైనా ఆ 'పని ప్రేమకు వ్యక్తీకరణ' కావాలని, నేను నాది అనేది లేకుండా, 'త్రికరణశుద్ధి'గా (మనం చేసే పని, చెప్పే మాట, మన ఆలోచన మూడూ ఒకటై ఉండడం) చేసినప్పుడు మనం 'పురోగతి' చెందినట్లు లెక్క అని గురుదేవులు చెప్పిన మాట మనం ఎన్నటికీ మరువకూడదు కదా..., అదే స్ఫూర్తితో మన లక్ష్యాన్ని చేరుకునేందుకు గురుదేవులు చెప్పిన 'లక్ష్యశుద్ధికి ముచ్చటైన మూడు సూత్రాల'ను గుర్తుచేసుకుంటూ, మన జీవితంలో జరిగే ప్రతి సంఘటన నుంచి ఏదో ఒకటి నేర్చుకోవడం ఎలా? అని తెలుసుకోవడానికి గురుదేవులు అనుభవపూర్వకంగా మనకందించిన 'ప్రకృతి నుంచి పాఠాలు' అనే సత్సంగాన్ని గుర్తు చేసుకుంటూ జీవితంలో ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది.

మనం 'దిష్టిబొమ్మలు'లాగా కాకుండా జీవితపు 'రసానుభూతి'ని ఆస్వాదిస్తూ 'మన జీవితధ్యేయం' నెరవేరడానికి ప్రతి దానికీ బాబాపై ఎలా ఆధారపడాలో తెలియాలంటే 'బాబాకు పగ్గాలప్పగించడం ఎలా' అనే చాప్టర్ తిరిగి తిరిగి మననం చేసుకోగలగాలి. 'ఊదీ' అనుగ్రహానికి చిహ్నమని, గురుదేవులు చెప్పినట్లు అది బాబా పాదధూళియని, దానిలో బాబా స్పర్శ ఇప్పటికీ ఉంది, ఎప్పటికీ ఉంటుంది అని, మనం ఊదీ పెట్టుకునే ప్రతిసారీ ఇది నా బాబా పాదస్పర్శ, ఆయన పాదధూళి అనుకుంటూ పెట్టుకుందాం.

మనలోని లోపాలను కూడా సరిచేసే "ఒక సజీవ దర్పణమైన సద్గురు సామ్రాట్ శ్రీసాయిబాబా"కు హృదయపూర్వక సాష్టాంగ నమస్కారము చేసుకుంటూ, ఆ సజీవ దర్పణాన్ని ఉపయోగించుకుని



చెరువులో స్నానానికిముందు ఎలాగైతే నీటిపై ఉన్న నాచును తొలగించడానికి రెండు చేతులతో నీటిని వేరుచేస్తామో, కూర్చోవాలంటే ఎలాగైతే పైపంచతో నేలపైన ఉన్న దుమ్మును దులుపుతామో అలా స్వామివారు అధికారులు కేటాయించిన ఆ ఆసనాన్ని రెండు చేతులతో వెనక్కు తోసి అదే స్థానంలో నేలపైన కూర్చుండిపోయారు. వెంటనే అందరు మఠాధిపతులు వారికి కేటాయించిన ఆసనాలలో కాకుండా చక్కగా నేలపైన కూర్చున్నారు. ఆ సభాస్థలిలోని నేల అందరికి సమస్థానం అయ్యింది. కంచి పరమాచార్య స్వామివారి అతిశయాన్ని ఏమని చెప్పగలం. 'వేదములకు ఆవల నిలబడినటువంటి ఆ జ్ఞానమూర్తి' ముందుచూపుతో, సూక్ష్మ దృష్టితో, 'జీవాత్మ – పరమాత్మ' ఒక్కటే అనే గొప్ప సత్యాన్ని ఆవిష్కరించి, ఆచరించి చూపారు. ఈ భువిపై నివసించే వారికి డబ్బు, కులం వల్ల వచ్చిన గొప్పదనమేంటి? లేనివాడికి వచ్చిన చిన్నతనమేంటి? అందరిది ఒకేకులం, ఒకేజాతి.

మహాపురుషుల ఆదర్శాలు, ఆశయాలు పరిపూర్ణ ఆచరణలుగా వ్యక్తమవుతాయి. ఎటువంటి భేషజానికి, అహానికి అణువైనా చోటు దొరకదు వారి జీవిత గమనంలో. నిష్కల్మషంగా జీవించడమనే పూలతోట నుండి నిరాడంబరత అనే సౌరభం ప్రతీక్షణం గుబాళిస్తూనే ఉంటుంది. ఎన్ని జన్మల బంధమో, కరుణానుబంధమో మా గురుదేవులను అంతే సమున్నతంగా దర్శించుకునే అవకాశం కలిగింది. అందరికి వారి పట్ల గౌరవ భావమే అయినా ఎప్పుడూ వారు శ్రీసాయి సంస్థాన్ వారి నుండి ఎట్టి మర్యాదను స్వీకరించలేదు. సర్వజన దర్శన మార్గం నుండే వారూ దర్శనం చేసుకునే వారు. బాబా ముందు అందరూ సమానులే అని స్పష్టం చేసారు, వారి ఆచరణతో. సాయినామం జరుగుతుంటే అందరితో కలిసి క్రింద కూర్చొన్న సందర్భం అందరికి కనులలో నిలిచి పోయిందే. వారి నిరాడంబరత, అతి సామాన్య జీవితంలోనే సమున్నత సద్గురుతత్వము, దివ్యత్వము ద్విగుణీకృతమై శోభించాయి. గురువు గుప్తంగానే ఉండిపోతాడు జగత్తులో. ఆ జ్ఞానదీపాన్ని గుర్తించవలసింది, గురుతుంచుకోవలసిన కనీస బాధ్యత మనది. ఆ దీపమే ఈ జాతికి కొండంత వెలుగు. అజ్ఞాన తిమిరాలు అనే ఎత్తైన శిఖరాలను కేవలం ఆ ఒక్క దీపంతో దేదీప్యమానం చేసి ఆనందజీవనమనే హరితవనాల దర్శనంతో జీవితాలను శోభాయమానంగా మలచుకోవచ్చు. ఒక్క అడుగు వేసి ఆ దీపాన్ని దర్శించి మన లోగిళ్ళలో పెట్టుకుందాం.. తరతరాల చీకట్లను పోగొట్టుకుందాం... పదండి.. సద్గురు చరణాలను చేరదాం.. **శుభం భవతు.**

**– గురుకృప**





మొదలవుతుంది. అమ్మ ఎప్పుడూ మనతోనే ఉండాలంటే, తిరిగి మనం ఆ పసితనాన్ని అందుకోవాలి. **మనుషులుగా శారీరకంగా ఎదిగిన మనం, శిశువులుగా మానసికంగా ఎదగాలి.** (ఇట్టి మానసిక వికాసం కలగాలి)

ఒక్కసారి జ్ఞాపకం చేసుకోండి. చిన్నతనంలో ఎలా హాయిగా ఉయ్యాలలూగే వాళ్లమో! ఎన్నెన్ని నవ్వుల పువ్వులు పూయించామో! **ఊయల పసితనపు పారవశ్యలీల.** ఊయల బాలల జన్మహక్కు. పిల్లలకు ఉయ్యాలపై అంతమక్కువ దేనికో తెలుసా? పాలకడలిపై వటపత్రశాయిలా మాతృగర్భంలో ఊయలలూగిన తీపిగుర్తులు ఈ ఉయ్యాలను చూడగానే వారి స్మృతిపథంలో మెదిలి గిలిగింతలు కలిగిస్తాయి. తొమ్మిది నెలలు అనుభవించిన ఆ హాయిని మళ్లీ పొందాలనే వాంఛ వారిలో అంతర్లీనంగా ఉండి ఉయ్యాలను ఇష్టపడతారు. ఉయ్యాల్లో ఊగే పాపకు చేరవలసిన ఒక చోటులేదు. పిల్లలకి ఊగడంలోనే ఆనందం తప్ప, ఆనందం గమ్యంగా లేదు ఆ వసివాడని మనసుకు. అదే, ఆ ఆనందమే గమ్యం కదా! గమ్యం లేని గమనం ఉయ్యాలది. అందుకే అంత అద్భుతమైన ఆనందం పాపకు దక్కుతున్నది. శ్రీకృష్ణుడు చెప్పిన అనాశ్రిత కర్మఫలమంటే ఇదే. ఎక్కడికో చేరుకోవాలనీ, ఏదో చెయ్యాలనీ, మరేదో పొందాలనీ కాదు. కేవలం ఉయ్యాల ఊగటమే లక్ష్యం. కేవలం ఆనందమే పరమార్థం.

చెట్టుకు కట్టిన ఉయ్యాల మీద విలాసంగా కూర్చుని, రెండు చేతులతో అటూ, ఇటూ ఉన్న రెండు గొలుసులు (శ్రద్ధ, సబూరీ, కృప, కృషి) పట్టుకుని ఊగుతారు పిల్లలు. ఏ ఒక్క గొలుసు వదలినా కింద పడతారు. ఈ విశ్వవృక్షానికి వ్రేలాడుతున్న ద్వంద్వాల గొలుసులలో ఏ ఒక్కటి విడిచిపెట్టినా, పట్టు తప్పిపడిపోతాం. అందుకే ద్వంద్వాలను తిరస్కరించరాదు. అమ్మ రాగానే ఊగటం ఆపి, గొలుసులు వదలి పరుగు పరుగున (ద్వంద్వాల వంటి కాళ్లతో) అమ్మఒడి చేరతారు పిల్లలు. సాంత్వన పొందుతారు. **అమ్మ ఒళ్లో వాలగానే గొలుసులతో పనిలేదు. కాళ్లతోనూ పనిలేదు.** దైవం చెంతకు చేరేంతవరకే ద్వంద్వాలతో మనకు అవసరం. పరమాత్మ పొత్తిళ్లలో ద్వంద్వాతీత స్థితిలో పరవశించే సమయంలో వాటితో ఇక పనేముంది? (దేవాలయంలోకి, షిరిడీకి వెళ్ళడం అంటే అమ్మ ఒడి.. పరమాత్మ పొత్తిళ్ళకు చేరడమే).

ముద్దులన్నీ మూటకట్టిన పసిపాపల పాలనవ్వులు ఎవరినైనా ఇట్టే ఆకట్టుకుంటాయి. ఇక తల్లి విషయం వేరే చెప్పాలా? మురిసి, మురిసి తన్మయత్వంలో మునిగి తేలుతుంది. పాప పెదవులపై



విరిసే చెదరని నవ్వులకోసం తల్లి ఏమైనా చేస్తుంది. అది కావాలి, ఇది కావాలని పాప పేచీ పెట్టవలసిన పనేలేదు. అడగకుండానే అమ్మ అన్నీ ఇస్తుంది. **తనకిష్టమైన** తియ్యని వంటకం తయారు చేస్తున్న వేళ తల్లిని ఏడిపిస్తే, తినటానికి పాపకే **ఆలస్యమౌతుంది.** మనకు అవసరమైనవన్నీ మరచిపోకుండా దైవం తయారు చేస్తున్నాడు. ఇవ్వాల్సిన సమయంలో ఇస్తాడు. తొందరపెడితే రావలసినవి ఆలస్యమౌతాయి. **దైవంపట్ల** మనకున్న చెదరని విశ్వాసం పెదవులపై చిందే చిరునవ్వుగా **ప్రతిబింబించాలి.**

పైకి ఎంత అల్లరిచేసినా, ఎంత అరచినా పసిమనసు లోపల నిర్మలమైన నిశ్శబ్దం నిండి ఉంటుంది. ప్రేమభరితమైన మౌనహృదయం, అనుక్షణం దరహాసం కురిపించే వదనం కలిగిన వ్యక్తి **ఆధ్యాత్మిక చక్రవర్తి.** అతడు దైవానికై వెతకవలసిన పనిలేదు. దైవమే అతని కోసం వెతుకుతూ వస్తాడు. జీవితంలోని చిక్కుముడులు, అలజడులు విశ్వనాటక కర్తచే రసపుష్టికోసం రచింపబడినాయి. ఈ గండాలను దాటి గట్టుకు చేరే మార్గాన్ని ఉపదేశించే గురువులు పిల్లలు. **బడి పాఠాలు** మనం వాళ్లకు నేర్పిస్తున్నాం. బ్రతుకు పాఠాలు వాళ్లే మనకు **నేర్పుతున్నారు.** ప్రతి ఇంటికీ తన కానుకగా దైవమిచ్చిన భగవద్గీత పసిపాప. పాప కదలికలు నటరాజు రూపకల్పన చేసిన అపురూప భంగిమలు. పసిబిడ్డ తన తల్లికి అనుసంధింపబడినట్టు, మనం దైవానికి అనుసంధింపబడి ఉందాం. దేవుని ఇష్టానికి సంతోషంగా లోబడినప్పుడు, విశ్వవిజ్ఞాన సర్వస్వం నుండి ప్రతిక్షణం ఒక్కో రహస్యం మనకు వివరింపబడుతుంది. అపరిమితమైన ఆనందం మనను ముంచెత్తుతుంది. ఈ రుచిమరిగిన తర్వాత మిగిలిన రుచులన్నీ చప్పగా మారిపోతాయి.

శిశువు మనకు అసలు సిసలు గురువు, శిశువు సజీవ భగవద్గీత. పసిహృదయం మౌన పరిమళం వెదజల్లుతుంది. జీవిత పరమార్థం ఆనందమేనని పసిపాప బోసినవ్వుతో బోధిస్తుంది. మనం కోరవలసినదేమీలేదని, తానేమీ కోరకుండా తెలుపుతుంది. తల్లిపట్ల తిరుగులేని విశ్వాసంతో ఉంటుంది. తల్లిని అర్థం చేసుకునేందుకు కనీస ప్రయత్నం కూడా చెయ్యదు. కేవలం అమ్మకు చెంది ఉంటుంది. **(I BELONG TO BABA, BABA BELONG TO ME...** ఈ ఒక్కటి గుర్తుంటే చాలు అంటారు శ్రీబాబూజీ). బాల్యానికి బలమైన శక్తి అమాయకత్వం. పసిపాప కంటిపాపలో పరమాత్మ దర్శనం లభిస్తుంది. పసిపాప కంటిలో కనిపించేది నువ్వే. నిను చూసిన పాప నిన్ను దైవంగా తలుస్తున్నది. అందుకే అంత ప్రశాంతంగా, నిశ్చింతగా, నిశ్చలంగా ఒడిలో ఒదిగిపోయి ఆనందంలో

**కంటి జంట నుండి జాలువారే దృష్టి ప్రసారంలో ఆత్మీయత.**





విరాళాన్ని కూడా పంపారు. 1966వ సం॥ జనవరి నెలలో స్వామివారు నెల్లూరు పట్టణానికి వేంచేసారు. అక్కడ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘము వారిని ఉద్దేశించి చేసిన ప్రసంగములో సనాతన ధర్మ పరిరక్షణను గావించడానికి ధర్మరక్షణ సంఘము యొక్క శాఖలను వ్యాప్తి చేయడము మరియు మత మార్పిడిలోని లోపాలను, ఆ తప్పు చేయకుండా ఉండవలసిన ఆవశ్యకతను పౌరులకు తెలియచెప్పారు. 1966వ సం॥ ఫిబ్రవరి నెలలో మద్రాసులోని నుంగంబాక్కంలో తమిళనాడులోని మఠాధిపతుల సదస్సు జరిగింది. అప్పటి వరకు ఉన్న "హిందూమత సమాజం" అన్న వ్యవస్థకు కొత్తరూపునిస్తూ "తమిళనాడు దివ్యత్వ సమాజం"గా మార్చబడింది. ఆ సమయంలో జరిగిన ఈ సంఘటన స్వామివారి నాయకత్వ లక్షణాలను, ఈనాటి నాయకులు ఉండాల్సిన తీరును తెలియచేస్తాయి.

సదస్సు మొదటిరోజున ఉదయం సభ మొదలవ్వడానికి ముందు పరమాచార్య స్వామివారు చేసిన ఒక పని వల్ల ఆహ్వానితులైన పీఠాధిపతులకు ఎటువంటి మానసిక క్షోభ, వేదన, అధికులమన్న గర్వం, చేదుజ్ఞాపకాలను మిగలకుండా చేశాయి. అందరి మనస్సులు తేలికపడి సర్వులకూ ఆనందం కలిగేలా చేసింది. మొత్తం సదస్సు ఫలించడానికి ఇది పునాదిగా పనిచేసింది. ఇంకో మాటలో చెప్పాలంటే ఇది శ్రీమఠం మూలసిద్ధాంతాన్ని ఆచరించి చూపినట్టయ్యింది. ఈ సదస్సుని ప్రభుత్వ కమీషనర్ నిర్వహించారు. ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమం. ఈ ఉత్సవంలో ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు కూర్చోవడానికి వీలు లేదు. సదస్సు ఆహ్వానితులైన మఠాధిపతుల్లో ఎవరు మధ్యలో కూర్చోవాలి, వారికి కుడివైపున ఎవరుండాలి, ఎడమవైపు ఎవరుండాలి, ఎవరికి ఎటువంటి ఆసనం వేయడం వంటివన్నీ ప్రభుత్వం ఆజ్ఞ ప్రకారం జరగాలి. వారి ప్రొటోకాల్‌లోని శ్రేణుల ప్రకారమే ఆసనాలను వేసి వాటిపైన వారికి సంబంధించిన మఠం పేర్లు కూడా రాయబడ్డాయి.

సదస్సు ప్రారంభ వేడుకకు ఎంతో మంది మఠాధిపతులు పాల్గొనడానికి వచ్చారు. కమీషనర్ వారిని ఒక్కొక్కరిగా ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానించి సభాస్థలికి తీసుకునివచ్చారు. కంచి మహాస్వామివారు వేంచేశారు. ఒక్కసారి సభాస్థలినంతా కలయజూసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎంతటి గంభీరమైన పరిస్థితులనైనా వారు తమ వాత్సల్యపూరిత నవ్వుతో తేలికపరచగలరు. ఆ నగుమోముతోనే వారికి కేటాయించిన ఆసనంవైపు వెళ్ళారు. అందరు మఠాధిపతులు కూడా వారికి కేటాయించిన ఆసనాలవైపు వెళ్ళారు.

**పలకరింపు, దర్శించిన వారికి పులకరింపు.**



# గురుకృపాలహరి

మానవ జీవితాలను పరిపూర్ణం చేయడానికి మహాత్ముల రూపంలో భగవంతుడు అవనికి వేంచేస్తూనే ఉంటాడు. అదేమి? ఒక రూపంలో కాక ఇన్ని రూపాల్లో వ్యక్తమవ్వాలా? **"రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి".** భగవంతుడు స్వయంగా ఆనందమే, మనసు ఆయనను పొందగానే ఆనందమయం అయిపోతుంది అంటుంది తైత్తరీయ ఉపనిషత్తు. మరి ఆ ఆనందానుభూతిని ప్రతీ మానవునిలోనూ నింపేంత వరకు సృష్టి కార్యం పూర్తి కానట్లే కదా! మనోదేహాలు సంస్కార నిర్మాణాలు... జన్మజన్మల కర్మ ఫలాలు.. ఏ విద్యార్థి యొక్క సంగ్రహణా శక్తికి అనుగుణంగా ఆయా విద్యాలయాలు జ్ఞానాన్ని బోధించి జీవన గమనానికి దారి చూపుతాయో అలానే జీవుల ఆనందానుభవమనే అవసరం నుండి అవనికి అవతార పురుషుని ఆగమనం జరుగుతుంది. సద్వివేకంతోనూ, సునిశిత దృష్టితోనూ గమనిస్తే ఆయా మహాత్ముల జీవితాలలో భగవంతుని ఉనికి స్పష్టంగా దర్శనమిస్తుంది. ఇందులో ఎటువంటి లోతైన అవగాహన, తార్కికత, మార్మికత వంటి అంశాలకు చోటు ఉండదు. చీకట్లు ఛేదించుకు వచ్చే సూర్యునిలా, చల్లని వెన్నెలను కురిపించే చంద్రునిలా, సర్వజీవ అవసరాలను తీర్చే ప్రకృతిలా మహాత్ముని జీవితం శోభిస్తుంది. ఒక జాతి మనుగడను సాఫల్యం వైపు పరుగులు పెట్టించే దివ్యమైన ఆచరణగా నిత్య దీప్తమవుతుంది, స్ఫూర్తి ప్రదీప్తమవుతుంది. అలా ఎన్నో తరాలను, భగవంతుని వైపుగా మళ్ళించిన ఒక మహాత్ముని చరిత్రగా 'గురుకృపాలహరి' కొనసాగుతోంది. మా గురువుగారు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ ప్రేమ సంకల్పమై గురుచరణాలను చేరే క్రమానికి ఒక సోపానమవుతోంది. సృష్టిలోని ప్రతీ జీవి చరమగమ్యమైన భగవంతుని చేరే వరకు 'గురువుగా' భగవంతుడు ప్రభవిస్తూనే ఉంటాడు. పరమపదాన్ని చేర్చే పరంపరను కొనసాగిస్తూనే ఉంటాడు.

జయేంద్ర సరస్వతీ స్వామివారితో కలిసి 1965–1978వ సం॥ల కాలంలో సుమారు 13 సంవత్సరాలు పరమాచార్యస్వామి మద్రాసు–ఆంధ్ర ప్రాంతంలో తమ యాత్రను కొనసాగిస్తూ వచ్చారు. 1965వ సం॥ నవంబరు మాసంలో శ్రీకాళహస్తి మరియు తిరుమలను సందర్శించారు స్వామి. భారత–పాకిస్తాన్ యుద్ధంలో గాయపడి చికిత్స చేయించుకుంటున్న సైనికులు సెయింట్ థామస్ మౌంట్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో స్వామివారు కామాక్షి ప్రసాదంగా బంగారుగిన్నెతో తేనెను పంపారు. అంతేకాక యుద్ధం కోసం పోరాడుతున్న సైనిక సంక్షేమనిధికి రెండు వేల రూపాయలు





ఉంది, ఆ స్థితిని అప్పుడప్పుడు బోసినవ్వులతో మనకు వ్యక్తం చేస్తున్నది. అది చూసిన మనమూ ఆనందిస్తున్నాం! ఈ అనుభూతితో దివ్యదర్శనం అందుతుంది. ఒడిలోని దైవాన్ని వదిలి, గుడిలోని దేవునికై దేవులాడకండి. బుడి బుడి నడకల ఆ మృదువైన పాదాలు వినిపించే వేదాలు వినండి. శిశువులు యోగీశ్వరులు. మన సాధనల పరమ గమ్యం తిరిగి బాల్యాన్ని చేరుకోవడానికే! ఆ అమాయకత్వం మళ్ళీ పొందటం కోసమే!!

**– జీవన బృందావనం**

# గురువుగారి సత్సంగం

*(గత సంచికకు కొనసాగింపు)* ఈ అవసరాల కోసంగానైతే ప్రపంచంలో ఉండేటువంటి ఎవరి కాళ్ళన్నా పట్టుకుంటాం. ఎవరో కాళ్ళు పట్టుకోగా లేనిది ఆయన కాళ్ళు పట్టుకోవడానికేం? కాబట్టి ఆయన కాళ్ళు పట్టుకుంటాం. కాబట్టి మనకు ఇప్పుడు ఇమ్మీడియెట్‌గా ఉండేటటువంటి అవసరం ఏమిటనంటే, మన అవసరాలు తీరడం. ఇన్ని అవసరాలతో, వీటితో వేగుతుండేవాడిని పిలిచి, నాయనా! ఇదంతా కూడానూ మిథ్య, మాయ అని ఆయన ఎప్పుడూ ఫిలాసఫీ చెప్పలేదు. కడుపులో ఆకలి అవుతోంది, నకనకలాడుతోంది, ఇంట్లో సమస్య ఉన్నది, రేపొద్దున ఆఫీసులో ఒక సమస్య వస్తోంది... వాడికి ఇవన్నీ పెట్టుకొని, ఇవంతా మాయ అంటే వాడి బుర్రకెక్కుతుందా ఆ వేదాంతం? "ఈ ఇహంలో ఏముంది నాయనా, ఈ ప్రపంచంలో ఇదంతా కూడానూ, ఇహపర సౌఖ్యాలన్నీ కూడానూ తుచ్ఛాలు, అశాశ్వతాలు. కాబట్టి శాశ్వతమైనటువంటి ఆ బ్రహ్మసుఖం అనేదాన్ని పొందు" అనేటువంటి మెట్టవేదాంతాన్ని ఆయన మాట్లాడలేదు. ఎందుకంటే నిజమైన వేదాంతం మాట్లాడేదానికి కుదరదు. "గజం మిథ్య – పలాయనం మిథ్య" అనే కథ తెలుసా మీకు?

ఒకరోజు ఒక గురువుగారు శంకరాద్వైతాన్ని గురించి శిష్యులకి యమా జోరుగా లెక్చర్ కొడుతున్నాడట. "ఈ జగత్తు అంతా మిథ్య, ఇదంతా మిథ్య, ఏమీలేదు, ఇదంతా మాయ" అన్నాడు. అలా చెప్తూ ఉండేటప్పుడు ఆశ్రమంలోకి ఒక పెద్ద ఏనుగు పిచ్చెక్కి పరుగెత్తుకొంటూ వస్తోంది. చూశాడు, ఈయన ఇటు కూర్చొని ఉన్నాడు, ఏనుగు వెనుక నుంచి వస్తోంది. లేచిపోండిరా, ఏనుగు వస్తోంది అని శిష్యులకు చెప్పడానికి కూడా నోట మాట రాలేదు. వాళ్ళు పోతే పోయారనుకున్నాడు, ఇమ్మీడియెట్‌గా చెట్టెక్కేశాడు. ఎందుకయ్యా గురువుగారు చెట్టు ఎక్కుతున్నారు అని వెనుకకు చూసేటప్పటికి శిష్యులకీ ఏనుగు కనిపించింది, వీళ్ళ దారి వీళ్ళు చూసుకున్నారు.



ఏనుగు వచ్చింది, అక్కడక్కడ తిరిగింది, వెళ్ళిపోయింది. గురువుగారు స్టైలుగా చెట్టు దిగారు, అప్పుడు శిష్యులందరూ చేరారు. వాళ్ళలో ఒక బుద్ధిహీనుడెవడో ఉండి, "ఏంటి స్వామీ? అంతా మిథ్య అన్నారు కదా, మరి గజం కూడా మిథ్యే కదా స్వామీ, దాని గురించి మీరెందుకు స్వామీ భయపడ్డారు?" అన్నాడు. "ఒరే పిచ్చివాడా! ఆ గజమూ మిథ్యే, నేనిట్లా పారిపోవడం కూడా మిథ్యేరా!" అన్నాడు. అది మిథ్య అయితే ఇది మిథ్య కాదా? ఇదీ వేదాంతం గురించి మాట్లాడేవాళ్ళు చెప్పేది.

ఈ వేదాంతం ఆయన చెప్పలేదు. ఈ వేదాంతం బుర్రకెక్కించుకున్నటువంటి ఒక భక్తుడు ఏం చేశాడంటే – ఇట్లా బాబా దగ్గరకు వచ్చి "బాబా! నాకు ఉద్యోగం కావాలి, అది కావాలి, ఇది కావాలి" అని ఒకడు అడుగుతుంటే వాడిని పట్టుకుని కొంచెం అడ్వైజ్ చేశాడు. "ఛీ, ఛీ, ఛీ. ఏంట్రా ఇది? బాబాలాంటి గొప్ప మహాత్ముడి దగ్గరకు, మన సద్గురువు దగ్గరకు వచ్చి నువ్వు అడగాల్సినటువంటిది ఇదా? ఆత్మజ్ఞానం గురించి అడగాలి, జపం ఎట్లా చేసుకోవాలి అని అడగాలి. నాకు ధ్యానం బాగా కుదరడం లేదని అడుగు. ధ్యానం కుదరాలని అడుగు, ఇవన్నీ ఎందుకు అడుగుతావు?" అన్నాడు. వాడికి ధ్యానం వచ్చి చస్తే గదా, వాడికి ధ్యానం కుదరడం, కుదరకపోవడం తెలియడానికి. ధ్యానానికి కూర్చుంటే మనస్సులోకి ఆ సమస్యలు వస్తూనే ఉంటే ఇంకేం ధ్యానం చేస్తాడు?

బాబా ఒకసారి విన్నారు, విని అడ్వైజ్ చేస్తున్న ఆ భక్తుణ్ణి పిలిచి మందలించారు. "ఎప్పుడూ అట్లా చేయవద్దు. నా భక్తుడు నా దగ్గరకు ఎప్పుడూ కూడాను ఐహికమైన కోరికలతోనే వస్తాడు!" అన్నారు.

ఎందుకంటే మనయొక్క స్థితి అది, మన అవసరాలవి. ముందు మన అవసరాలు ఆయన తీర్చాలి. మన అవసరాలు తీరిపోతే నెక్స్ట్... "ఆ!, ఇప్పుడు చెప్పు, నువ్వేమి చెప్తావో" అంటాము. ముందు మన పని అయిన తర్వాత, ముందు స్థిమితపడిన తర్వాత, "ఇంక చెప్పయ్యా, ఏంటి? నీ వ్యవహారమేమిటి?" అని అడుగుతాము. అది ఆయనకు తెలుసు గనుక ఆ సూత్రం ఆయన చెప్పారు. సాయి యొక్క తత్వంలో ఉండేటువంటి ఒక సూత్రమది, పరమ సత్యమది.

"నా భక్తులు అడిగినవన్నీ నేను ఇస్తూనే ఉంటాను, నేను ఇవ్వదలచుకుంది వారు అడిగేంతవరకు"





వెలిసాయి. ఇంకా ఎన్నో వెలుస్తున్నాయి. వ్యర్థమూఢాచారాలకు దూరంగా, కులమతాలకు అతీతంగా, మంత్రతంత్రాల తంతులు లేకుండా నిజమైన సాయిపథంలో జరిగే సాయిబాబా సత్సంగాలు ఆధ్యాత్మికతను జనబాహుళ్యానికి చేరువ చేస్తున్నాయి. సాయిపథం అంటే శిరిడీ కేంద్రంగా నడిచే సంస్థ కాదు. అది సాయి నడిచిన బాట. సాయి ఆవిష్కరించిన ఆదర్శాల సమాహారం.

**– సాయిపథం**

## షరతులు లేని మీరా ప్రేమ

మీరాబాయికి తొమ్మిదవయేట పెళ్ళి చేసి, అత్తవారింటికి పంపడానికి సవారీలో కూర్చోబెడుతున్నారు. ఆవిడతోపాటు బట్టలు, నగలు, ఎన్నో వస్తువులు పెడుతున్నారు. అపుడు మీరాబాయి ఏమందంటే "ఇన్ని ఏర్పాట్లు చేస్తున్నారు నేను రోజూ పూజ చేసుకునే కృష్ణుడిని (విగ్రహాన్ని) నాకు ఇవ్వండి. **"ఐ వాంట్ మై లార్డ్ కృష్ణ"** అని చెప్పింది. ఈ మాటలు ఎక్కడ నుండి వచ్చాయి. తన జన్మాంతర సంస్కారంలో నుండి, పూర్వజన్మ పుణ్యంలో నుండి, ఆవిడ హృదయంలో నుండి పెల్లుబికి వచ్చిన మాటలు. "అమ్మా! నేను అడిగింది వస్తువులు కాదు, బట్టలు కాదు, నా కృష్ణుడిని (విగ్రహాన్ని) నాకు ఇవ్వండి" అని మీరాబాయి అడిగింది.

ఆమె కృష్ణుడి కోసం తన గౌరవాన్ని పోగొట్టుకొంది. తన ఆరోగ్యాన్ని పోగొట్టుకొంది. తన వంశాన్ని వదులుకొంది. సమాజాన్ని వదులుకొంది. కృష్ణుడి కోసం తన బంధువులకు దూరమయ్యింది. అందుచేతనే ఆవిడ **గాంధీగారికి** కూడా ఆరాధ్యదైవం అయ్యింది. ఉన్నత గౌరవం మీకు లేకపోయినా, మీకు ఉన్న కొద్దిపాటి గౌరవాన్ని మీరు భగవంతుడి కోసం త్యాగం చేయగలరా? మన ఇంట్లో ఉన్న మనుషులు మనతో మాట్లాడకపోతే మనకు భయం వేస్తుంది. ఇంక మనం ఏమి త్యాగాలు చేయగలము. మీరాబాయి వలన కుటుంబగౌరవం పోతుంది, అని ఆమె బంధువులు మీరాబాయికి విషం పెడితే, అది కూడా కృష్ణుడి ప్రసాదం అని తాగింది. ఆమె విషం తాగుతూ ఉంటే కృష్ణుడి కంఠం నలుపెక్కిపోయింది. అంటే మీరాబాయి కోసం భగవంతుడే విషం తాగాడు. అది మీరాబాయి భక్తి. కృష్ణుడితో మీరాబాయి వ్యాపారం చేయలేదు. ఆమె కృష్ణుడి కోసం జన్మించింది. కృష్ణుడి కోసం జీవించింది. కృష్ణుడిని ప్రేమించింది. కృష్ణుడి కోసం మరణించడానికి విషం తాగింది. అదీ మీరాబాయి. **"ఇట్ ఈజ్ నాట్ ఎ ట్రేడ్, ఇట్ ఈజ్ లవ్. ఇట్ ఈజ్ బ్యూటీఫుల్ లవ్, ఇట్ ఈజ్ వండర్‌ఫుల్ లవ్".**

***– సంకలనం : గురుకృప***




# సాయిపథంలో సత్సంగాలు

"సత్సంగం అంటే ఒకరి అభిప్రాయాలు ఇంకొకరి మీద రుద్దుకోవడం కాదు. అందరూ కలిసి ఒకదాని పట్ల అవగాహన పంచుకోవడం, అది సత్సంగమవుతుంది. అంతే తప్పితే కూర్చొని డిస్కషన్స్ చేసుకోవడం, వాదోపవాదాలు పెంచుకోవడం కాదు. సత్సంగానికి పునాది ప్రేమ. అది అందుకు ఇందుకు అని కాదు. సద్గురువుని చూసినపుడు ఎందుకో మనసులో తెలియని ప్రేమ, ఆయన దగ్గరకూర్చున్నా, ఆయన గురించి ఆలోచించినా మనస్సులో తెలియని ఆనందం కలుగుతుంది. అదేమిటో తెలియదు. ఎందుకు వస్తుందో తెలియదు. ఏదో తెలియని భద్రత, "నా జీవితాన్ని ఆయన చూసుకుంటాడు" అనే భద్రత. ఆయన ఎందుకు చూసుకుంటాడో తెలియదు. మనలో ఏం అర్హతలున్నాయని చూసుకుంటాడో తెలియదు. దీని ద్వారా ప్రేమ కలుగుతుంది. ఆయన గురించి వినాలి. ఆయనను చూడాలి. ఆయనకు ఇష్టమైన రకంగా ఉండాలి అనే తపన బయలుదేరుతుంది. ఆ తపనకు ప్రతిరూపంగానే మనం సత్సంగానికి వెళతాం" అన్నారు శ్రీబాబూజీ సత్సంగం గురించి.

సత్సంగం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ "మన హృదయాలలో నాటబడ్డ ప్రేమ అనే మొక్క పెరిగి పెద్దదయ్యేదాకా దానిని మనం కంచె కట్టి జాగ్రత్తగా కాపాడుకోవాలి. అది పెరిగి వృక్షంగా మారిన తరువాత దానికి ప్రమాదం ఉండదు. అది మొక్కగా ఉన్నపుడు దానికి చెరుపు చేసే జంతువులు అది పెరిగి పెద్ద వృక్షమయ్యాక దాని క్రిందనే సేద తీరుతాయి. మనలోని ప్రేమ అనే చిరుమొక్కను కాపాడే కంచెలాంటిది సత్సంగం" అన్నారు. "ఇంకా సంస్థలను ఏర్పాటు చేయవలసిన అవసరం లేదు. నిర్దిష్టమైన విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదు. ఒకే రకమైన ఆలోచనా ధోరణి గలవారు కలసి సద్గురువు పరమైన అనుబంధాన్ని కలిగి ఉండండి. సాన్నిహిత్యం పెంచుకోండి. మీకున్న సామాజికమైన సంబంధాలనన్నింటినీ సద్గురుపరంగా మార్చుకోండి. సద్గురువు పట్ల మీ ప్రేమను అందరితో పంచుకోండి. మీ సాటివారితో వారికి అర్థమయ్యే పద్ధతిలో మాట్లాడండి. తాత్విక సిద్ధాంతాల జోలికిపోకుండా వారి అనుభవానికి అందే విధంగా వారితో మీ అనుభవాలను పంచుకోండి" అని సూచించారు.

"ప్రజలందరి నోట సాయినామం పలకాలి. సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి" అన్న శ్రీబాబూజీ ఆశయమే స్ఫూర్తిగా వ్యవస్థాగతమైన సంస్థల ప్రమేయం లేకుండా దేశవిదేశాలలో సత్సంగకేంద్రాలు





అన్నారు. తన భక్తుడు అడిగినదంతా ఇస్తూ ఉంటాడట. ఎప్పటిదాకా? ఆయన ఇవ్వదలచుకున్నదేదో అడిగేదాకా! ఆయన ఇవ్వదలచుకున్నదేదో ఆయన చెప్పలేదు. ఆయన ఇవ్వదలచుకుంది వాళ్ళు అడిగేంతదాకా ఇస్తూనే ఉంటారు. బాబా మనకు ఇచ్చేటటువంటివన్నీ అందుకే. ఎందుకయ్యా ఊరకనే ఇస్తూ ఉంటాడు, ఇక ఆయనకేమీ పని లేదా? మనం అడగగానే కోరికలు నెరవేరుస్తున్నాడంటే ఏం, ఎందుకు చేస్తున్నట్లు? లక్షలమందికి ఎన్నో అనుభవాలున్నాయి. పిలిస్తే పలికే దైవం ఆయన. ప్రత్యక్ష దైవం ఆయన. మనస్ఫూర్తిగా ఒకసారి దణ్ణం పెట్టామంటే మన కోరికలు తీరుస్తున్నాడు. దండాలకు దొమ్మైపోయాడా! మనం పెట్టే దండాలకు? ఆ వీడురా నా భక్తుడు, బాగా దణ్ణాలు పెడుతున్నాడు, దస్కాలు కొడుతున్నాడు అనుకొని తృప్తి పొందుతున్నాడా? ఉబ్బిపోతున్నాడా? మన దణ్ణాలకు దేబిరించుకుంటున్నాడా? మనం పెట్టే దద్ధోజనాలకు, టెంకాయలకు మురిసిపోతున్నాడా? వాచిపోయి వున్నాడా? దేనికి చేస్తున్నారాయన? మన నుంచి ఏమి ఆశించి చేస్తున్నారు? మనం మొదట ఇవి ఆలోచించం. మనకు అవసరం, అడిగాము, ఇచ్చేశారు. ఇట్లా నాలుగైదుసార్లు ఇవ్వడం జరిగేటప్పటికి మనకు ఎవరికైనా సరే మనిషన్న వాడికి ఆలోచన వచ్చేస్తుంది. ఒకసారి ఒకటడిగాము, రెండుసార్లు అడుగుతాం లేక మూడుసార్లు అడుగుతాం ఆబ్లిగేషన్ మీద. ఐదోసారి ఆబ్లిగేషన్ అయ్యేటప్పటికి, ఆ! బాగుండదేమో అనిపిస్తుంది మనకు. ప్చ్! మరీ ఇన్నిసార్లు అడిగితే ఏం బాగుంటుందబ్బా అనిపిస్తుంటుంది. ఇన్నిసార్లు అడుగుతున్నానే, ఎందుకు ఇస్తున్నాడబ్బా? అనిపిస్తుంది. మన నుంచి ఏమీ ఆశించకుండా మనలను, ఏదో పాటలో చెప్పినట్లు... తనను తానుగా ప్రేమించేటువంటిది, దానిని చూసి, దీనిని చూసి కాదు... అది కావాలని ప్రతి మనిషి కోరిక. ప్రతి మనిషిలోనూ అంతరాంతరాళాల్లో ఉండేటువంటి కోరిక ఏమిటంటే, తనను తానుగా ప్రేమించేటువంటి వ్యక్తి దొరకాలనుకోవడం. అది మనం ప్రాపంచికమైనటువంటి రిలేషన్‌షిప్స్ గురించే ఆలోచిస్తుంటాం. భార్య, భర్త, ఇలా... అది మనకు ఎక్కడా దొరకదు. అది అందనటువంటిది.

ఎందుకంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒక స్వార్థం పెట్టుకునే మన చుట్టూ తిరుగుతున్నారు, మనల్ని ప్రేమిస్తున్నారు, మనల్ని అభిమానిస్తున్నారు, మనల్ని ద్వేషిస్తున్నారు. దానికి ఒక కారణం ఉంది. అకారణంగా నిన్ను నిన్నుగా ప్రేమించేటువంటి వ్యక్తి మనకెవరూ కనిపించడం లేదు. నా క్వాలిఫికేషన్ చూసి, నా మొహం చూసి నన్ను నన్నుగా ఈ భూప్రపంచంలో ఎవ్వరూ ప్రేమించరు, ఒక్క సాయిబాబా



తప్పితేనూ! అనే విషయం ముందు అర్థమైపోతుంది. ఎప్పుడైతే మనలను మనంగా ఆయన ప్రేమించగలడో, ఆయన ఎంత ప్రేమించేటువంటి వ్యక్తో తెలిసాక ఆయనను ఆయనగా ప్రేమించడం అనేది మనకు నెమ్మదిగా కలుగుతుంది. సహజమైనటువంటి ప్రతిస్పందన అది. అది ప్రేమ యొక్క తత్త్వం, అది మనందరి అనుభవం కూడా! మనలను గూర్చి ఏమీ ఆశించకుండా మనలను ప్రేమించేటువంటి వ్యక్తిని మనమూ అంతగా ప్రేమిస్తాము. మననుంచి ఏమి ఆశిస్తున్నాడు గనుక ఆయన? కాబట్టి నాకు ఇదివ్వు, అదివ్వు, అదిచ్చాడు గనుక, ఇదిచ్చాడు గనుక, ఇది ఇవ్వలేదు గనుక అనేటువంటిది పోయి ఆయనను ఆయనగా ప్రేమించేటువంటి స్ఫురణ మనలో కలుగుతుంది. అంటే, ఆయన ఎక్కడ బయలుదేరారు, ఎక్కడకు తీసుకువచ్చారో చూడండి. సామాన్యమైన కోర్కెలు తీర్చడం అనేటువంటి స్థితిలో నుంచే మనల్ని, ఆయన భక్తులను తీసుకొనివచ్చి ఎక్కడ పెడుతున్నారు? అనన్యమైనటువంటి భక్తి దగ్గరకు తీసుకొచ్చి పెడుతున్నారు, అనన్య ప్రేమ దగ్గరకు తీసుకొనివచ్చి పెడుతున్నారు. 'భక్తి' అంటే ఏమిటి? అనన్యమైనటువంటి ప్రేమ.

నారద భక్తిసూత్రాలలో మొట్టమొదటి సూత్రం, భక్తికి డెఫినేషన్ ఏంటంటే – అనన్య ప్రేమ! అట్లా మనల్ని ప్రేమించేటువంటి వ్యక్తి ఇంకెవ్వరూ మనకు లేరు. మనమూ అట్లాగ ప్రేమించే వ్యక్తి ఎవరూ లేరు.

కాబట్టి బాబాను అనన్యంగా ప్రేమించడం... అంటే బాబా పట్ల అప్పుడు మనకు భక్తి మొలకెత్తుతుంది. ఈ లోపల ఇది భక్తి అనిపించుకోదు, అవసరానికి కాకాపట్టడం లాంటిది. అది కూడా మంచిదే, కాదనను. ఎందుకంటే అంతకంటే అనన్యంగా ప్రేమించగలిగే స్థితి మనకు లేదు. ఆయన దానిని నిషేధించలేదు కానీ మనం గుర్తించవలసినది ఏమిటంటే అది భక్తి కాదు అని మాత్రమే గుర్తించాలి.

మన మతం, మనం చేసేటువంటి ఆచారం, మనం చేసేటువంటి ఆధ్యాత్మికత ప్రధానంగా ఈ రోజున అవసరం మీద కూడా కాదు ఆధారపడి ఉండేది. భయం మీద! ఎక్కువమంది పూజలు చేస్తున్నారు, దేవుడికి దణ్ణం పెడుతున్నారు, గుళ్ళకు పోతున్నారు, వినాయకచవితికి వినాయకుడికి దణ్ణం పెడుతున్నారు, ఇవి చేస్తున్నారు అంటే కారణమేమిటి? ఎక్కువమందిలో ప్రధానంగా





నేను హార్మోనియస్‌గా, నేను సెక్యూర్డ్‌గా, ఆనందంగా ఉండటానికి ఏమేమి చెయ్యాలో అవి చెయ్యండి, ఏమి చెయ్యాలంటే అది చెయ్యండి. అదే సాయిపథం. "ఆనంద జీవనం సాయిపథం". నేను డిఫైన్ చేసాను దాన్ని. "సాయిపథం అనంటే, సత్సంగానికి రెగ్యులర్‌గా పోయి భజన చేయడం కాదు. బాబాకు రెండుసార్లు ఇట్లా, ఇట్లా అగరొత్తి తిప్పడం కాదు. ఇవేవీ కాదు. ఆనందంగా ఉండటం. ఆనందానికి అడ్డం వచ్చేటువంటి దేనినైనా సరే సరిచేసుకోవడం. ప్రక్కన వాళ్ళ ఆనందానికి అడ్డం లేకుండా చూసుకోవడం. ఎప్పుడూ అనుక్షణం ఈ సెల్ఫ్ ఎగ్జామినేషన్, సెల్ఫ్ అనాలసిస్, సెల్ఫ్ అబ్జర్వేషన్ అండ్ సెల్ఫ్ కరెక్టింగ్. అదీ సాయిపథం అంటే".

అవి కాకుండా... ఊరకనే మీరందరూ, మేము వారం వారం పోతున్నాము. అక్కడ టేప్ రికార్డర్ పెట్టుకుంటున్నాము. మేమేదో స్పీచ్‌లు ఇస్తున్నాము. మాకు పాటలు పాడేదానికి అవకాశం ఇవ్వడం లేదు. అంతా చెడిపోయింది ఇక్కడ. సాయిపథం సత్సంగం అంతా కూడా. మా గొంతు వినే అదృష్టం వీళ్ళకంతా లేకుండా పోయింది అనుకుంటే, అవికాదు సత్సంగాలు.

సత్సంగం అనేటువంటిది మన పాట కచేరీలకు వేదిక కాదు. **They are not dias for that.** ఎవరికి వాళ్ళకు ఒక అద్దం ఉంది. పెద్ద అద్దం సత్సంగమంటే. ఆ అద్దం ముందు అందరూ కూర్చొని ఎవరికి వాళ్ళు వాళ్ళని చూసుకుంటారు. ప్రక్కన వాళ్ళని చూడటం కాదు. అద్దంలో ప్రక్కన వాళ్ళను కూడా చూడవచ్చు. అది వేరే విషయం. మనల్ని మనం మనలో ఏమున్నాయి అని. అప్పుడప్పుడు ఫ్రీక్వెంట్‌గా వెళ్ళి చూసుకోవడం. మన ఇండ్లలో ఎన్నో రకాలైన కార్యక్రమాలలో రకరకాల సమస్యలలో మనం ఉంటాం కనుక మనకు వీలు పడకపోవచ్చు. దానికి ఒక టైం ఎలాట్ చేస్తాము. ఒక అరగంట, ఒక గంట. వారంలో ఒక గంట మనల్ని మనం చూసుకునేదానికి అలాట్ చేసుకోకూడదయ్యా? రోజుకి మూడు గంటల సేపు, నాలుగు గంటల సేపు మామూలు అద్దం ముందు నిలబడతామే... కొంచెం ఒక్క గంట సేపు ఆ అద్దం ముందు కూడా నిలబడదాం.

**– గురువుగారి సత్సంగభాషణల నుండి**

***తమ అణువణువునా ఆధ్యాత్మికశక్తిని వెదజల్లిన శ్రీసాయివంటి మహితమూర్తితో తమను తాము ఏ విధంగా ముడివేసుకున్నా, అది కడకు వారి ఆత్మోద్ధరణకు ఊతమయ్యే ఆధ్యాత్మిక బంధం కాక తప్పదు.*** ***– శ్రీబాబూజీ***



# సత్సంగం

**గురుబంధువు :** సత్సంగానికి వచ్చే వాళ్ళ సంఖ్యను బట్టి ఆ సత్సంగం ఎట్లా జరుగుతుందనేది డిపెండ్ అయివుంటుందా, గురువుగారూ!

**గురువుగారు :** అందరికీ కన్వీనియెంట్‌గా, అందరిలోనూ మార్పు వచ్చే విధంగా ఏదైతే బాగుంటుందో అది చేసుకోండి. దానికంటూ ఒక పద్ధతి అంటూ ఏం లేదు. మెయిన్‌గా ఒక్కటే.. **"సాయి ఊసే, సాయి ధ్యాసే, లేదు లేదిక వేరే మార్గం"**. ఈ సాయి ఊసు, సాయిధ్యాస ఏ పద్ధతిలో చేసుకొంటారో ఆ పద్ధతిలో చేసుకోండి. సత్సంగం గురించి శంకరాచార్యులు చక్కగా చెప్పారు. అది మనకెప్పుడూ గుర్తుండాలి.

**సత్సంగత్వే నిస్సంగత్వం! నిస్సంగత్వే నిర్మోహత్వం !!**
**నిర్మోహత్వే నిశ్చలతత్వం! నిశ్చలతత్వే జీవన్ముక్తి !!**

ఈ ట్రాన్స్ఫర్మేషన్స్ స్టెప్ బై స్టెప్ మనలో ఎంత వరకు జరుగుతున్నాయి? "నిస్సంగత్వం" అనంటే... ఇరవై నాలుగు గంటలూ వాడి దగ్గరకు పోయి మాట్లాడాలి, వీడి దగ్గరకు పోయి మాట్లాడాలి, ఏదో పుస్తకం తీసుకొని చదవాలి అని కాకుండా కాసేపు మనం బాబా దగ్గర హ్యాపీగా కూర్చోగలుగుతున్నామా? మనకై మనం కాసేపు కూర్చొన్నా కూడా ఆనందంగా ఉండగలుగుతున్నామా? అదీ నిస్సంగత్వం అంటే. నిస్సంగత్వం అంటే ఎవరితో పలకకుండా తలుపు తాళం వేసుకొని కూర్చోవడం కాదు. సంగం అంటే కంపెనీ. **No need for company. If company is there its good. We will do Satsang. If the Satsang is not there, we are Happy. Company should never be a need.** అదీ నిస్సంగత్వం అంటే.

ఆ నిస్సంగత్వం వచ్చినప్పుడు ఇందాక నేను చెప్పానే... **pulls, emotions... these emotions will be integrated. That is నిర్మోహత్వం. When the నిర్మోహత్వం comes then this standard dynamic and static aspects which I was explaining now, that నిశ్చలతత్వం that standard conviction, that will come. That will arise. And from there our final goal...** నాకు డిస్‌హార్మోనీ ఉంది, నాకు సెక్యూరిటీ కావాలి. నా సెక్యూరిటీ నా చేతిలో లేదు ఎందుకని అంటే, కొంతవరకే నీ చేతిలో వుంది. మిగతాది అంతా కూడానూ మనకి తెలియని ఎక్స్-ఫ్యాక్టర్ చేతుల్లో వుంది. ఎన్నో పరిస్థితులు అట్లా కలసి వస్తే తప్ప నాలో సెక్యూరిటీ లేదు. కాబట్టి దాన్ని గుర్తుపెట్టుకొని





కనిపించేటువంటిది భయం. దణ్ణం పెట్టకపోతే ఏమన్నా కీడు జరుగుతుందేమో, దణ్ణం పెడ్తే ఆ కీడు నుంచి మనం తప్పించుకుంటామేమో, కాబట్టి దణ్ణం పెడదాం అనేటువంటి భయం.

కాబట్టి, మనుషుల్నే కాదనుకున్నప్పుడు మనం దేవుళ్ళనేం నమ్ముతాం? దైవత్వం గురించి మాట్లాడే క్వశ్చనే లేదిక. అది అవుట్ ఆఫ్ క్వశ్చన్. దీన్నే చెప్పారాయన. ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే విరాట్ పురుషునిలో మనం భాగాలు కనుక. ఆ రకంగా మనం బాబాను పూజించాలి. అప్పుడు మనం షోడశోపచార పూజ చేసేటప్పుడు "సహస్రశీర్షా పురుషః" అని మనం మంత్రం చదివితే ఆ మంత్రానికి అర్థం ఉంది, లేకపోతే వ్యర్థం. ఆ సూక్తం మనలో ఉండేటువంటి కులతత్వాన్ని పోగొట్టగలగాలి. ఏదైతే అనాదిగా సనాతన సాంప్రదాయంలో కులతత్వానికి పునాదో, ఏ పురుషసూక్తమైతే మొట్టమొదట కులతత్వాన్ని గురించి మాట్లాడిందో అదే పురుషసూక్తాన్ని సరిగ్గా అర్థం చేసుకోగలిగినట్లయితే మనకు ఆ కులతత్వం ఎగిరిపోతుంది. మనం బాబా చరిత్ర మళ్ళా మళ్ళా చదవడం వల్ల పురుషసూక్తం సరిగ్గా అర్థమై మనకు ఈజీగా ఉంటుంది. కాబట్టి ఆయన మన సాంప్రదాయాన్నే మళ్ళా... మనం చేసేటటువంటి సాంప్రదాయం ఏదైనా సరే, ఇంకా ఇంకా ఎఫెక్టివ్‌గా, ఇంకా ప్రభావవంతంగా, ఇంకా ప్రతిభావంతంగా పాటించే అవకాశం మనకిచ్చారు.

కాబట్టి ప్రపంచంలో ఉండేటువంటి అందరి మనుషులనూ సాయి యొక్క అంగంగా, భగవంతుని యొక్క భాగాలుగా, స్వరూపాలుగా చూడగలగడం. ఇది ఎట్లా చూడగలగడం? ఆయన చేసినటువంటి ప్రతి లీలా మనకు తెలుపుతూ ఉంటుంది. మనం పెద్ద బాధపడాల్సిన అవసరంలేదు, బాబా మార్గంలో ఉండేటువంటి ఇంకో ప్రత్యేకత ఏమిటంటే, ఆయన మన నెత్తిమీద ఎప్పుడూ బరువు పెట్టరు. మనకు ఈనాటి కాలానికి బాగా సరిపోయినటువంటి రూపం అది. "ఈ దేశ కాల పరిస్థితులకు అనుగుణంగా వచ్చాను నేను, అందుకని ఈ వేషం వేశాను!" అని అన్నారాయన ఒకసారి. ఆయన మనకు ఈ జపాలు చెయ్యి, ఈ వ్రతాలు చెయ్యి, ఈ రకంగా తపస్సు చెయ్యి, ఈ రకంగా ఉపవాసాలు ఉండు అని ఏమీ చెప్పలేదు. మనకై మనం ఇక చేసేదేమీ లేక, ఉబుసుపోక ఇవన్నీ చేసుకుంటున్నాముగానీ ఆయన మనకు చెప్పింది ఏమిటి? "సద్గురువుకి పగ్గాలు అప్పగించి నువ్వు నిశ్చింతగా ఉండు, చేయాల్సినదంతా నేను చేస్తా. సద్గురువుకి పగ్గాలు అప్పగించు" అన్నారు. పగ్గాలు అప్పగించడమంటే ఎట్లాగా?



మనకు ఎన్నోరకాల బాధలు, ఎన్నోరకాల సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలంతా మనం నెత్తిమీద పెట్టుకుని మోస్తూ ఉన్నాము, సూట్‌కేస్‌ని మోస్తున్నట్లు! రైల్వేస్టేషనుకి పోయాము, ఈ సమస్యల పరిష్కారం అనేటువంటి గమ్యం చేరాలి, ఈ గమ్యం చేరేటువంటి 'సాయి' అనేటువంటి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మనకు దొరికింది. రైల్వేస్టేషనుకి పోయాం, సాయిభక్తి అనేటువంటి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ని కూడా ఎక్కేశాం. రైలెక్కి కూడా సూట్‌కేస్‌ని మాత్రం క్రిందకు దించము, నెత్తి మీద పెట్టుకొనే ఉంటాము. క్రింద దించి పెడితే ట్రైన్ మోస్తుందో, మోయదో? సూట్‌కేస్‌ని నెత్తి మీద పెట్టుకున్న నిన్ను మోసేటువంటి ట్రైన్, సూట్‌కేస్ క్రింద పెడితే సూట్‌కేస్‌ని మోయదూ?

కాబట్టి ఏం చేస్తున్నాం మనం? సూట్‌కేసును క్రింద పెట్టడం కూడా మనం చెయ్యడం లేదు. మనం బాబా దగ్గరకు వెళ్ళి, "మీ యొక్క సమస్యలేమిటో నా నెత్తి మీద పెట్టండి, నేను ఉన్నా, నేను తీరుస్తా!" అని ఆయన చెబుతుంటే, ఆయన మీద పెట్టడానికి మనకు లోపల మనసు అంగీకరించడం లేదు. బాబా చెప్పింది ఏమిటంటే, "ఫస్ట్ ఆ సూట్‌కేస్ తీసి క్రింద పెట్టు. నిన్నూ, నీ సూట్‌కేస్‌ను రెండింటినీ నేను మోస్తాను. నిన్నూ, నీ సమస్యల్ని మొత్తం నా నెత్తి మీద పెట్టుకొని నేను చూసుకుంటాను" అని. కాబట్టి మనం మొట్టమొదట నేర్చుకోవలసింది ఏమిటి? "నాకు పగ్గాలు అప్పగించు, నీ బాధ్యతలు నేను నెరవేరుస్తాను" అని అన్నారాయన, ఆ అప్పగించడం మనకు చేతగావాలి. బాబా దగ్గర మనం మహిమ అనుభవించడం మొదలయ్యేటప్పటికి మనకు అర్థమైపోతుంది, మనయొక్క బాధలంతా కూడానూ, సమస్యలంతా కూడానూ ఆయన నెత్తిమీద పెట్టుకుని మనకంటే సమర్థవంతంగా ఆయన నెరవేర్చగలరు అని. ప్రతి భక్తుడికీ ఒకసారి కాకపోతే ఒకసారన్నా ఇది అనుభవానికి వస్తుంది.

మనకేవో సమస్యలు వస్తాయి, శాయశక్తులా ప్రయత్నం చేస్తాం, మన యొక్క మేధస్సు అంతా ఉపయోగించి, మన శక్తియుక్తులంతా పెట్టి అన్నిరకాలుగా మనం ప్రయత్నం చేస్తాం. అది పరిష్కారం కాదు. ఇక నావల్ల కాదనుకొని, అప్పుడు "బాబా! ఇక నువ్వే ఉన్నావు" అని బాబాకు దణ్ణం పెడతాము. మనం ఏ పరిస్థితులలోనూ ఊహించని కోణంలో నుంచి ఒక పరిష్కారం వస్తుంది.





పోయింది, అయిపోయింది. మళ్ళీ వచ్చిన తర్వాత మళ్ళీ పెట్టుకోవడం మొదలుపెట్టండి.

కొన్ని రోజులు పోయేటప్పటికి మీకే అర్థం అవుతుంది. ఇంక నేను చెప్పకపోయినా సరే, కూర్చుంటే గంట కాదు, రెండు గంటలైనా కూర్చోవాలనిపిస్తుంది. దాంట్లో ఉండే ఆనందం అంత ఉంటుంది. దాన్ని మనం రుచి చూడాలి. అది రుచి చూడటం మొదలుపెట్టామంటే బయట పరిస్థితుల్లో కూడా అంతే తొందరగా మార్పు వస్తుంది.

మనసు అంతర్ముఖం కావడం కూడా అంతే అవసరం. రోజూ కొంచెంసేపు కూర్చోండి, కాసేపు జపం చేసుకోండి. ఊరకనే బాబా ముందు కూర్చొని ఒక్కసారి ఆ ప్రెజెన్స్‌ను అనుభవిస్తే అర్థమవుతుంది, బాబా ప్రెజెన్స్ మన ప్రక్కన ఎలా ఉంది అని! ఆయన మన ప్రక్కనే ఉన్నారు. మనం గమనించడంలేదు. ఇక్కడకు వచ్చినప్పుడు మనసును అంతర్ముఖం చేయడం మీకు ఈజీ అవుతుంది. ఇక్కడకు వచ్చి కూర్చునేటువంటిది యాక్టివిటీ గురించే అని కాదు. ఇక్కడకు వచ్చినప్పుడు కూర్చుంటాము, గంట మాట్లాడుకుంటాము, వెళ్ళిపోతాము. అంతే అక్కడికి అయిపోయింది. కానీ ప్రధానంగా ఇక్కడకు వచ్చినప్పుడు మీరు చెయ్యాల్సింది ఏంటంటే, మనసును అంతర్ముఖం చేయడానికి ప్రయత్నించండి. బయటకు వెళ్ళినప్పుడు ఎటూ యాక్టివిటీ అయితే తప్పదు. అందుకని ఈలోగా పూండీకి వెళ్ళి, ప్రదక్షిణలు అవీ చేసుకొని, పారాయణ, జపం చేసుకోండి. బాబా మన ప్రక్కన ఎప్పుడూ ఉన్నారు. అది ఎప్పుడూ గుర్తుపెట్టుకోండి. మీతో పాటే ఉన్నారు. ఆయన ఉన్నారు అనే గుర్తింపు ఉంటే చాలు. మనసుకు రెండూ కావాలి. ఊరకనే ఈ యాక్టివిటీలోనే తిరగకండి. అప్పుడప్పుడూ మనసును అంతర్ముఖం కూడా చెయ్యాలి. లేకపోతే ఆ స్పార్క్‌ను కీపప్ చేసుకోలేరు. అవకాశం ఉండేటప్పుడు ఎప్పుడన్నా తిరువణ్ణామలైలాంటి ప్రదేశాలకు వచ్చినప్పుడు చక్కగా బాబా నామం చేసుకోవడం, పారాయణ చేసుకోవడం, పూండీకి పోవడం, లేకపోతే రమణాశ్రమానికి పోవడం, నా దగ్గరకు వచ్చి కూర్చొన్నా కాసేపు ధ్యానం చేసుకోవడం, మనసును అంతర్ముఖం చేయడానికి కూడా ప్రయత్నం చేయండి. అదే ఇంపార్టెంట్. మనసు పూర్తిగా అంతర్ముఖం కాదు కనుక, బయట యాక్టివిటీలో ఈ అడ్డాలు పోగొట్టుకొని ఇంకా ఇంకా అంతర్ముఖం కావడం కోసం ప్రయత్నం చేయాలి. మన లక్ష్యం అదే.

**– శ్రీబాబూజీ**



మవుతుంటుంది. దుఃఖం అయితే దుఃఖపడుతున్నట్లుగా మీకు అనుభవమవుతుంటుంది. కానీ నిజానికి రెండూ మీ చేతిలో లేవు.

ఎందుకు దుఃఖంగా ఆలోచన వచ్చిందో మీ చేతిలో లేదు. ఎందుకు ఆనందమో తెలియదు. కాబట్టి మనం ఆలోచించడం చేతకావాలి. మనకు ఉండేటటువంటి కోరికలను ఆధారం చేసుకొని, జరిగే సంఘటనలు అనుకూలంగా జరుగుతున్నప్పుడు, ఆ ఫ్లోలో వెళ్ళినప్పుడు, ఆనందం కలుగుతుంటుంది. వేరే ఫ్లోలో వెళ్తుండేటప్పుడు, అలాంటి సంఘటనలు వచ్చినప్పుడు దుఃఖంగా ఉంటుంది. మన మూడ్స్, మన ఆలోచన... మనం ఆలోచించాలి అనుకుంటే ఆలోచించాలి, ఆలోచించకూడదు అంటే మన మనసులో ఆలోచన రాకూడదు, అంతే. అదీ ప్రయత్నం. ఆ ప్రయత్నానికి ఈ జపం, ఇవన్నీ కూడానూ దోహదం చేసేటువంటివే.

నేను తమాషాగా అప్పుడప్పుడు ఒక చిన్న టెస్టింగ్‌గా కూడా చెప్తుంటాను. రెండు ఒకట్లు రెండు, రెండు రెళ్ళు నాలుగు, రెండు మూళ్ళు ఆరు అని అనుకోండి. ఆ, సరే బాగుంది. రెండు ఒకట్లు రెండు అనుకొని, రెండు రెళ్ళు నాలుగు మనసులోకి రాకూడదు. ట్రై చెయ్యండి. రెండు రెళ్ళు నాలుగుతో ఆగిపోవాలి. ఆ తర్వాత మీకు మనసులోకి కూడా రాకూడదు. అదీ ఆలోచనలు మన కంట్రోల్‌లోకి రావడం అంటే.

రోజుకి మినిమమ్ ఒక్క అరగంటైనా సరే, కనీసం ఉదయం ఒక పదిహేను నిమిషాలన్నా ప్రశాంతంగా కళ్ళు మూసుకొని కూర్చోండి. ఊరకనే కూర్చోండి చాలు. నేను చెప్పిన ఈ మాట గుర్తుపెట్టుకోండి. బాబా మనతో పాటు ఉన్నారు అని మీకే తెలుస్తుంది. అది నేను ఎక్స్‌ప్లెయిన్ చేసేదానికంటే మీ అనుభవంలోకి రావడమే కరెక్ట్.

**భక్తుడు :** కళ్ళు మూసుకుంటే మళ్ళా ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి.

**గురువుగారు :** పోనివ్వండి. పోతే పోనివ్వండి. ఏం పట్టించుకోవద్దు. పోయాయి, మళ్ళా కొంతసేపైన తరువాత జ్ఞాపకం వస్తుంది. బాబా ఉన్నారు కదా, మన ప్రక్కనే ఉన్నారు. గురువుగారు చెప్పారు, మన ప్రక్కన ఉన్నారు. మళ్ళీ పోతుంది. మళ్ళీ కాసేపు ఉంటుంది. మళ్ళీ పోతుంది. పోతున్నదే, ఎట్లా పోయింది? దేని మీద పోయింది? అని మళ్ళీ ఆలోచించకండి. అంతటితో ఆ పాయింట్ వదిలేయండి. ఎక్కడికైనా పోనివ్వండి. అది దేనిమీదకు పోయినా అది ఇంపార్టెంట్ కాదు. పోయినదేదో





తక్కున సమస్య పరిష్కారమైపోతుంది.

అప్పుడు మొట్టమొదట మనకు అర్థమయ్యేదేమిటనంటే, మన సమస్యను మనం పరిష్కరించుకోగలం అనేటువంటిది మన అజ్ఞానం మాత్రమేనూ, మన అవివేకం మాత్రమేనూ... మనకంటే కూడానూ చక్కగా సమర్థవంతంగా ఆయన పరిష్కరించగలడు అనేటువంటిది రెండు, మూడు అనుభవాలు అయ్యేటప్పటికి మనకు అర్థమైపోతుంది. అది అర్థమై, మన ప్రయత్నం మనం చేస్తుంటాం కానీ, “ఆయన ఉన్నారులే, ఆయన చూసుకుంటారులే! మనకెందుకు వచ్చిన బాధ?” అనేటువంటి భావనతో మనకు లోపల వర్రీ ఉండదు. అయిందో, కాలేదో? ఏమవుతుందో? అదే అయితే మనకేమైపోతుందో? అనేటువంటి ఆందోళన ఉండదు. మన పని మనం చేస్తుంటాం, ఆయన చూసుకుంటారులే, మనకెందుకు? అదసలు మన పని కానట్లుగా ఉంటుంది. ఇంక కొంతకాలం గడిచేటప్పటికి అది అసలు మన సమస్య కానట్లు ఉంటుంది, ఏదో ఆయన సమస్యలాగా!

సమస్య వచ్చిందా, “బాబా! ఇదిగో సమస్య వచ్చింది నీ ఇష్టం” అని ఫ్రీగా అట్లా వదిలేస్తుంటాం అన్నమాట. ఇక ఆయన చూసుకుంటూ ఉంటాడు, ఆయన సమస్యలాగా. “పగ్గాలు అప్పజెప్పమన్నావు గదా, అప్పజెప్పేశాను. బరువు నీ నెత్తిమీద పెట్టమన్నావు, పెట్టాను”. అయినా చేయడానికి కూడా మనకు అవకాశం లేదు. ఆయన చెప్పిందేమిటి? “నువ్వు మెదలకుండా గమ్మున కూర్చో! చివరికంటా గమ్యం నేను చేరుస్తాను” అన్నారు. నువ్వు జపతపాలు చెయ్యి, నువ్వు లక్ష జపం చెయ్యి, ఆ జపం చెయ్యి, ఈ జపం చెయ్యి, తలక్రిందులుగా తపస్సు చెయ్యి, ప్రాణాయామం చెయ్యి, యోగం చెయ్యి, అవి చెయ్యి, ఇవి చెయ్యి అని చెప్పలేదాయన. ఆయన చెప్పిందేమిటంటే, “మెదలకుండా కూర్చో”. ఎట్లా మెదలకుండా కూర్చోవాలి? మన బరువు బాధ్యతలంతా కూడాను, మన పగ్గాలంతా కూడానూ, మన జీవితమనే రథం యొక్క పగ్గాలంతా కూడానూ ఆయన చేతిలో పెట్టి మెదలకుండా నువ్వు కూర్చుంటే ఆయనే రథం తోలుకుంటూ వెళ్ళిపోతాడు లక్ష్యానికి. అదీ సాధన అంటే!

మనం బాబా చరిత్ర పారాయణ చేస్తూ బాబా చరిత్రలో ఆయన లీలలద్వారా ప్రకటమైనటువంటి, అందరి జీవులలోనూ ఉండేటువంటి ఆ సాయితత్వాన్ని మనం గుర్తించి, దర్శించినప్పుడు అన్ని జీవులలో నుంచి బాబా ప్రకటమవడం మొదలవుతారు. ప్రకటమవడం మొదలవగానే ఆ మహిమవల్ల మనకు తెలియకుండానే శరణాగతి ఆటోమాటిక్‌గా వస్తుంది. మహిమలు రుచి చూసినా కూడా,




వదలిపెట్టమన్నా మనం వదలిపెట్టలేం, ఈ సూటుకేసును మోయగలడో లేదో తెలియకుండా మనం చిన్నపిల్లవాడి చేతికి ఇస్తామా? మన దృష్టిలో ఆయన అటువంటి వాడన్నమాట! ఒక పసిబిడ్డను ఎత్తుకొని పోతున్నాం... ఒక ఐదారేళ్ళ బిడ్డ వచ్చి, నేను ఎత్తుకుంటా, నేను ఎత్తుకుంటా ఇవ్వు అని అడిగింది. ఇస్తామా, ఒక పట్టాన? నువ్వు క్రింద వేస్తే! పైకెత్తుకోబోయి క్రిందేస్తే, దెబ్బతగిలితే? అంటాం. అప్పుడు పక్కన ఎవరైనా ఉండి, ఆ అమ్మాయికి అలవాటమ్మా, వాళ్ళ చెల్లెల్ని ఎత్తుకుంటూ ఉంటుంది, ఇవ్వండి ఫరవాలేదు అన్నారనుకో... అప్పుడు హ్యాపీగా చేతికిస్తాము.

కాబట్టి మనకు అనుమానం అన్నమాట. ఈయన మన బరువు బాధ్యతలన్నీ మోయగలడా, లేదా? ఆయనకు అంత సామర్థ్యం ఉందా? అని మనకు కొంచెం అనుమానం ఉంటుంది. ఇట్లా మనకు రెండు మూడు అనుభవాలు వచ్చేటప్పటికి, పాపం ఆయన ప్రూవ్ చేసుకుంటారు... "నేను కూడా చేయగలనండీ, మీ బరువు బాధ్యతలు నేను కూడా తీర్చగలనండీ, నాకు కొంచెం ఆ కెపాసిటీస్ ఉన్నాయండీ" అని ఆయన మనకు నివేదించుకున్నట్లు! మనకు అప్పుడు ఆయన మీద కాన్ఫిడెన్స్ వస్తుందన్నమాట. ఫరవాలేదులే, ఆయన కూడా మన బాధ్యతలు చూస్తాడని, అప్పుడు నెమ్మదిగా ఆయనకివ్వడం మొదలుపెడతాం. ఈ లోపల మనం ఇవ్వం, మన తల మీద పెట్టుకుంటాం. కారు డ్రైవింగ్ వచ్చో లేదో తెలియకుండా స్టీరింగ్ ఇవ్వనట్లుగా!

లైసెన్సు ఉంది, లైసెన్సు ఉంటే మాత్రం డ్రైవింగ్ వచ్చినట్లు లెక్క ఏమిటి? ప్రక్కన ఉండేవాళ్ళు ఎవరైనా ఇతను చక్కగా డ్రైవ్ చేస్తాడని సర్టిఫై చేస్తే, అప్పుడు స్టీరింగు ఇస్తాం, పగ్గాలు ఇస్తాం. అంటే పగ్గాలివ్వడం. ఆయన పగ్గాలు అన్నారు, మనం స్టీరింగు అంటున్నాము. అట్లా సాయిని ఆ రకంగా మనం దర్శించడం మొదలైనప్పుడు మనకు ఆయన మహిమ ప్రకటమవుతుంది. ఆయన మహిమ ప్రకటమవుతుండే కొద్దీ మనలో ఆయన పట్ల డిపెండెన్సీ, ఆయన పట్ల శరణాగతి భావం పెరుగుతూ పోతుంటుంది. శరణాగతి భావం పెరిగేకొద్దీ మనలో ఉండేటువంటి అహం పూర్తిగా తగ్గిపోతూ వస్తుంటుంది, మనకు బాధ ఉండదు.

ముందు ఆయన మనకు ఇహం చూపించారు, ఇహంలో మనకు బాధలు, సమస్యలు, లేకుండా చేశారాయన. ఆయన పరాన్ని గురించి కాదు మాట్లాడింది. నాయనా, నువ్వు నాకు పూజ చేసుకుంటూ





(శరీరాదులను) సిద్ధపరచుకొందురు. ఈ నిమిత్తమై గురువుగారు జీవితమే సాధనగా (సాధనలో జీవితం భాగం) మలచుకున్నారు. తద్వారా శ్రీసాయిబాబాకు వారు వాహికయైరి.

**– గురుకృప**

## మనస్సు అంతర్ముఖం చేసుకోవడం ద్వారా మనం ఏం పొందుతాము?

**భక్తుడు:** మనస్సు అంతర్ముఖం అవడమంటే ఏమిటి, సార్?

**గురువుగారు:** కళ్ళు మూసుకోవడం... కళ్ళు మూసుకొని బాహ్యంగా కాకుండా లోపలికి మనవైపుకు మనం చూడటం మొదలుపెట్టండి. ట్రై చెయ్యండి. అసలు మనమేంటి? ఆలోచనలు పోతున్నాయి, ఎక్కడికో పోతున్నాయి అన్నారు. ఎక్కడికి పోయాయి, ఏం పోయాయి? నిజంగా పోయాయా? ఎక్కడికి పోయారు మీరు? అసలు ఈ మనస్సు అంటే ఏంటి? మనం ఆలోచిస్తున్నాం, ఆలోచిస్తున్నాం అని అంటున్నాము. నిజంగా ఆలోచిస్తున్నామా, ఆలోచింపబడుతున్నామా? నిజంగా మీరే ఆలోచిస్తే ఒక్క మూడు నిమిషాలు ఆలోచనలు ఆపండి చూద్దాం. నేను చేస్తున్న యాక్టివిటీ అయితే... నేను కూర్చోనున్నాను, నిలబడగలను, పడుకోగలను, పరుగెత్తగలను. మీరే ఆలోచిస్తుంటే ఒక్క నిమిషం ఆలోచనలు ఆపండి చూద్దాం. మీరు ఆలోచించడం లేదు. అబ్బా, ఈ ప్రాబ్లం గురించి నేను ఆలోచించి, ఆలోచించి... అంటాము. నిజంగా మీరు ప్రాబ్లం గురించి ఆలోచించడం లేదు. ప్రాబ్లం యొక్క ఇంటెన్సిటీ యొక్క ఇంపాక్ట్‌లో మీరు ఉండిపోయారు. ఆ అలలో పడి కొట్టుకుపోతున్నారు, అంతే. దాన్ని మనం ఆలోచించడం క్రింద చూస్తున్నాం. ఆలోచించడం అనేది అలవాటు కావాలి. అలవాటు ఎప్పుడు కావాలి? ఆలోచించకుండా ఉండగలగడం కూడా మనకు చేతనవ్వాలి. అప్పుడు నిజంగా ఆలోచించడం స్టార్ట్ అవుతుంది, నిజంగా ఆలోచించడం స్టార్ట్ అయినప్పుడు మామూలు ప్రాపంచిక విషయాలలో కూడా ఒక్క నిమిషంలో మనకు సొల్యూషన్ వస్తుంది. దానికి ఎన్నో గంటలు గంటలు ఆలోచించాల్సిన అవసరం లేదు. తక్కున ఫ్లాష్ అవుతుంది ఆలోచన. ఎందుకంటే ఆలోచనలు మన హ్యాండోవర్‌లో ఉన్నాయి కాబట్టి.

**భక్తుడు :** వచ్చే ఆలోచనలన్నీ మన చేతిలో ఉంటాయా, సార్?

**గురువుగారు :** ఏం ఉండవు. అసలు మీరు ఆలోచించనే ఆలోచించరు. ఒక ప్యాట్రన్‌లో పడి కొట్టుకుపోతుంటారు, అంతే. అది సంతోషమైనదైతే సంతోషపడుతున్నట్లుగా మీకు అనుభవ



మనకు సద్గతి ఎక్కడ నుంచో రాదు, మనం సద్గతిలో ఉన్నామనే విషయం తెలుసుకుంటాము. మన యొక్క బాదరబందీ అంతా ఆయన నెత్తిన వేసినటువంటి క్షణంలోనే మనకు అనుభవమవుతుంది. అదీ నాకు తెలిసినటువంటి సాయితత్త్వం.

– శ్రీబాబూజీ

## సమాధి.. దివ్య సాన్నిధ్యం

(అల్లా), బాబా పంపగా వచ్చిన, అప్పగించిన పైసలైన మనలను ఉద్ధరించటం కోసం ఏర్పరచుకున్న శరీర పరిమితిని దాటి, విశ్వవ్యాప్తమైన నిజస్థితి అయిన సమాధానమిచ్చే స్థితినొందారు పూజ్యశ్రీ సాయినాథుని శరత్‌బాబూజీ.

వారి పవిత్ర సన్నిధిలో నిరంతరం జరుగుతున్న లీలలు, భక్తులకు వారు ప్రసాదిస్తున్న అద్భుతమైన అనుభవాలు... అందరి హృదయాలను ఆధ్యాత్మిక, ఆనంద పారవశ్యంతో పులకింపచేస్తున్నాయి. వారి నిత్య సత్యస్వరూపాన్ని భక్తులకు నిరూపించి, భక్తిని దృఢం చేస్తున్నాయి. ఆ సన్నిధి యొక్క ఉన్నతమైన ఆధ్యాత్మిక ప్రభావాన్ని చాటుతున్నాయి. సాధకులు అడుగడుగునా మార్గదర్శకత్వాన్ని పొందుతున్నారు.

సద్గురుసన్నిధికి, దాని ప్రభావానికి, మన అనుభవానికీ వున్న సంబంధం ఏమిటి?.....అని ఆలోచిస్తే, ఆధ్యాత్మిక పరిపూర్ణత నిండిన ప్రదేశమే వారి సమాధి స్థానము (సమాధానమిచ్చే సాన్నిధ్యం). చేయిపట్టి నడిపే ఆత్మీయత, ఆ స్పర్శతో నిశ్చింత, ఇక జీవితం ఆనందయానమే. ఆ సాన్నిధ్యంలో కలిగే అనుభూతులే మనలోని వారి ప్రభావంగా అనుభూతికందుతుంది. అట్టి అనుభవాన్నే అంటి పెట్టుకోమన్నది. ఆ అనుభూతి అనుభవంగా ఎలా అవుతుంది? దీనికే మనల్ని బాబా వేయమన్న ఒక్క అడుగు. అంటే నిరంతరం నిలుపుకొనేందుకు ప్రయత్నమే అభ్యాసం. అప్పుడే వారందించిన **దివ్యానుభవాన్ని పొందగలం.** అదే వారి పది అడుగులు. జీవుల ఆత్మోన్నతికై కృషి చేయుచూ, కర్తవ్యము ఎంతటి దివ్యకక్ష్యలకు చెందిన మహాత్మునకైనను స్థూల దేహమును స్వీకరించినంతనే వారి ప్రజ్ఞ కొంత పరిమితత్వమునకు లోనగును. కలియుగమున దేశకాల పరిస్థితులు కల్లోలములై యుండును. దివ్యతరంగపు దారులు చాలా వరకు మూసుకొని యుండును. ఇట్టి తరుణమున మహాత్ములు దేహధారులైన పిదప తాము చేయాల్సిన ప్రణాళికననుసరించి తమ యంత్రాంగమును





ఉండు, నువ్వు చచ్చిపోయిన తర్వాత నీకు నేను స్వర్గాన్ని ఇస్తాను, నీకు ముక్తిని ఇస్తాను, స్వర్గంలో ఫలానా ఫలానా సుఖాలనిస్తాను అని చెప్పి ఆశ పెట్టడం లేదాయన. ఇప్పుడు ఇక్కడ, ఇన్ దిస్ మూమెంట్, మనల్ని ఈ బరువు బాధ్యతల నుంచి, ఈ సమస్యల నుంచి, ఈ దుఃఖాన్నుంచి పూర్తిగా బయటపడేటట్లు చేస్తారు. పరిష్కారమార్గం చూపించారా ఏమైనా? లేదు. ఎంతోమంది మహానుభావులు మన సమస్యలకు, మన దుఃఖానికి పరిష్కారమార్గం చెప్పారు.

కానీ బాబా చెప్పింది పరిష్కారమార్గం కూడా కాదు. "ఆ బాధంతా నా నెత్తిన పెట్టు" అన్నారు. చూడండి, ఈయనలో ఉండే ప్రత్యేకత ఏమిటంటే, ఎవరో వచ్చారు, ఒక సమస్య చెప్పారు... దానికి, "నువ్వు ఇట్లా చేసుకో బాబు, నువ్వు అట్లా చేస్తే బాగుంటుంది" అని చెప్పడం వేరే! "నువ్వు అట్లా కూర్చోవయ్యా నేను చేస్తాను" అని చెప్పడం వేరే!

బాబా ఇతర సద్గురువుల్లాగా మనకు పరిష్కారమార్గాలు చూపించడం లేదు. ఆ బరువు బాధ్యతలు నా నెత్తిమీద పెట్టు అంటున్నారు. నెత్తిమీద పెట్టిన క్షణంలో మనకు అన్ని దుఃఖాల్లోనుంచి విముక్తి లభిస్తుంది. ఎంత పెట్టగలిగితే అంత విముక్తి లభిస్తుంది. ఇక, ఇహం లేకుండా పరమనేటువంటి మాట ఆయనెప్పుడూ మాట్లాడలేదు. ఏ సద్గురువు కూడా "ఇహమంతా ఏమీ లేదురా, అంతా పరంలోనే ఉంది" అని మాత్రం ఎప్పుడూ చెప్పడు. ఆ పరాన్ని కూడా ఇహంలో మనం చూడగలగాలి, గమనించగలగాలి. ఈ రెండూ కూడానూ ఆపోజిట్‌గా ఉండవు. ఒకదానికొకటి వ్యతిరేకమైనటువంటి అంశాలు కాదు. ఈ రెండూ కలసిపోయేటటువంటివి.

వేమనయోగి చెప్పినట్లుగా "ఇహములేదు పరమే గలదనువాడి మాట కల్లమాట". ఎవరైనాగానీ నీ దగ్గరకు వచ్చి, "ఈ ఇహమంతా కూడానూ మాయ, ఇదంతా ఏమీ లేదు, ఇదంతా అశాశ్వతం రా నాయనా, ఆ పరాన్ని గురించే ఆలోచిస్తూ ఉండు, ఈ ఇహాన్ని గురించి, ఈ వ్యవహారమంతా కూడా పట్టించుకోకు" అని ఎవరైనాగానీ నీకు బోధ చేశాడా... గుర్తుపెట్టుకోండి, అది చాలు, వాడు దొంగ అని చెప్పడానికి. వాళ్ళ మాటలు నమ్మవద్దు. అదీ మనకు బాబా దగ్గర నిరూపించబడినది. ఆయన ఆ మాట చెప్పలేదు, చేసి చూపించారు. ఇహంలేదు, పరముకలదు అని చెప్పకుండా ఇహపరాలు చూసుకోవాలన్నాడు. ఎట్లా చూసుకోవాలి? "నేను చూసుకుంటాను, నా నెత్తిమీద పెట్టు" అన్నారు. ఈరకంగా ఎటువంటి సాధన, క్లిష్టమైనటువంటి జపతపాలు, సాధనలు,



ఉపాసనలు చెయ్యలేనటువంటి ఈ యుగంలో మనలాంటి వాళ్ళకు సులభంగా సద్గతిని ఇవ్వడానికి వచ్చినటువంటి రూపం బాబా. మనకు అది చెయ్యి, ఇది చెయ్యి అని చెప్పడం లేదాయన. ఆయన చెప్పేదొక్కటే. "అంతా నా నెత్తిమీద వెయ్యి, నేను చూసుకుంటాను'' అన్నారు. ఊరికినే చూసుకుంటాడు, చూసుకుంటాడు అనుకుంటున్నామా అని అంటే కాదు.

ఈరోజుకి కూడానూ లక్షలాదిమందికి అనుభవం ఉంది. ఆయనను నమ్మి నిరాశ చెందినవాడు ఎవడూ లేదు. ప్రత్యక్ష దైవంగా పిలిస్తే పలుకుతున్నాడు. కాబట్టి ఈ నమ్మకం మనకు ఎట్లా గలగాలంటే ఇందాక నేను చెప్పినట్లుగా బాబాతో సరైనటువంటి లింకు మనకు రావాలి. ఈ లింకు రావడానికి కూడా బాబానే చెప్పారు "సద్గ్రంథాలు చదువు, సోమరితనంగా ఉండకు" అని. ఆయన చెప్పినటువంటి సూత్రం అది. ఆయన పెద్ద పెద్ద విషయాలు ఏమీ మనకు చెప్పలేదు, కఠినమైన సాధనలు ఏవీ చెప్పలేదు. ఆయన చెప్పిన సాధనలేమిటంటే... "అతిగా తినకు, తినేటప్పుడు ఒకే ఒక్క కూరతో తృప్తిపడు, ఇన్ని రకాల కూరలు పెట్టుకొని భోంచేయవద్దు" అని చెప్పారు. అది సాయిభక్తులందరికి కూడానూ అది ఒక నియమం కావాలి. ఒకే కూరతో భోజనం చేయగలగాలి. ఆకలి తీరేదానికే అది కూడా! మనకు ఇష్టమైన కూరే చేసుకుని తిందాం. మనం ఏమీ వదలిపెట్టుకోవాల్సిన అవసరం లేదు. రోజుకొకటి లెక్కన మనం వెరైటీ వెరైటీగా తిందాం. కానీ తినేటప్పుడు మాత్రం ఎట్ ఎ టైమ్ ఓన్లీ వన్. ఒక్క కూరతోనే తృప్తిపడదాం.

రెండు – "మంచి గ్రంథాలు చదువు". అంటే మంచి సత్సంగం చెయ్యి. మూడు – పని చెయ్యి. సోమరితనంగా మాత్రం ఉండవద్దు. వీటన్నింటికంటే మించి మనలను భగవంతుడి నుంచి దూరం చేసేటువంటి అంశం ఇంకొకటి ఏమిటంటే – పరనింద. సత్సంగాన్నుంచి మనల్ని దూరం చేసేటువంటి అంశం ఏమిటయ్యా అంటే, పరనింద. పరనింద మాత్రం చేయకు. ఒకసారి ఒక భక్తుడు ఎవరినో తిడుతున్నాడు. బాగా వాణ్ణి గురించి, వీణ్ణి గురించి క్రిటిసైజ్ చేస్తూ, వాడిట్లా, వీడిట్లా, వాడు వెధవండి, వాడు ఛండాలుడండి, అదండి, ఇదండీ... అని విపరీతంగా వాడి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నాడు. మనలో ఎక్కువమంది చేసే పనులు ఇవే. ఎదుటి మనిషిలో ఉండేటువంటి లోపాలను మనం ఎత్తిచూపుతూ ఉంటాం. దానివలన మన అహం తృప్తిపడుతూ ఉంటుంది. ఆ భక్తుడు అలా చేస్తూ చేస్తూ బాబా దర్శనం కోసం వస్తున్నాడు. బాబా అప్పుడే లెండీకి పోయారు, లెండీ నుంచి మరల మసీదుకు వస్తున్నారు, దారిలో వీడు కనిపించాడు.





"అరే, ఇటురా" అని పిలిచి, ఆ దారిలో తీసుకుపోతున్నారు. దారిలో ఒక పంది పెంట తింటోంది, చూపించారు. "చూశావురా, ఎంత ఆనందంగా తింటుందో" అన్నారు బాబా. "ఆ!, అవును బాబా" అన్నాడు. "నువ్వు చేసే పని కూడా అదే" అన్నారు బాబా. ఒక్కసారిగా వాడి మొహం మాడిపోయింది.

ఏమిటి? అదేం చేస్తోంది? మనకి అసహ్యకరమైనటువంటి, మనం విసర్జించినటువంటి మలాన్ని తన నాలుకతో ఆనందంగా ఆస్వాదిస్తున్నది. ఎదుటి మనిషిలో ఉండే దుర్గుణాలనేటువంటి మలాన్ని, వాళ్ళ సంగతి మాట్లాడుతూ నీ నాలుకతో నువ్వు కూడా దాన్ని ఆస్వాదిస్తున్నావు. దీనికి, దానికి ఏం డిఫరెన్సు? రెండింటికీ ఏంటి భేదం? మీ ఇద్దరూ చేసే పని ఒకటే. కాబట్టి పరనింద మాత్రం ఎప్పుడూ చేయకూడదు. సత్సంగానికి మొట్టమొదటి అడ్డం ఏమిటంటే 'పరనింద'.

మనం ఈ మూడూ కనుక చేసుకుంటూ నెమ్మది నెమ్మదిగా భారం బాబామీద గానీ వేయగలిగితే ఇక ఆయనే మనలను చూసుకుంటారు. మనకు ఎటువంటి చీకూ లేదు, చింతా లేదు. ఈ చీకూచింతా లేనటువంటి మార్గాన్ని బాబా మనకు ఇచ్చారు. దీనికి ప్రధానంగా మనకు అడ్డుకునేటువంటివి... పరనింద, జిహ్వాచాపల్యం, సోమరితనం. ప్రొద్దున సత్సంగంలో చెప్పుకున్నట్లుగా... తనకుగాని, ప్రక్కనవాడికిగానీ ఉపయోగం లేకుండా ఉండేటువంటి చెత్త మాట్లాడకుండా ఉండటం. చెత్త అనేదానికి డెఫినిషన్ ఏంటనంటే... తనకుగాని, ప్రక్కనవాడికిగాని ఉపయోగం లేకుండా ఉండేటువంటి మాటలు. మనం ఏం మాట్లాడినా సరే, మొట్టమొదట ఒక్క విషయం ఆలోచించండి. నాకు ఉపయోగపడుతుందా ఈ మాట? మనకు ఉపయోగపడితే మాట్లాడండి, 24 గంటలూ మాట్లాడండి. నీకు ఉపయోగ పడుతుందా, మాట్లాడు. మూడోవాడికి ఉపయోగపడుతుందా, మాట్లాడు. ఎవ్వరికీ ఉపయోగ పడనటువంటి ఉబుసుపోని కబుర్లు, పాస్‌టైమ్స్, కాలక్షేపం కబుర్లు అంటారు చూశారా, సినిమాల గురించి, రాజకీయాల గురించి, వాడిని గురించి వీడిని గురించి మాట్లాడుకోవడం... ఇవన్నీ తగ్గించేయాలి. తగ్గిస్తే, అప్పుడు ఆయన అన్నట్లుగా... "అల్లా సంప్రీతుడవుతాడు, భగవంతుడు సంప్రీతుడవుతాడు!"

ఈ మూడింటిని చేస్తూ మనం బాబా చరిత్రను పారాయణ చేస్తున్నట్లయితే... చేయగా, చేయగా, చేయగా 'సాయి' యొక్క తత్త్వం ఏమిటో మన మనసుకి హత్తుకుంటూ పోతుంది. సాయి యొక్క తత్త్వాన్ని విడిగా తీసి మనం ఫిలాసఫీలాగా కంఠతా పెట్టాల్సిన అవసరం లేదు, ఏ శ్లోకంతోనూ పని లేదు. అందరి రూపాల్లో నుంచి ఆయన మనకు ప్రకటమవడం మొదలుపెడతారు. అప్పుడు